




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మెదక్
సంగారెడ్డి
సిద్దిపేట

మంగళవారం 27 జనవరి 2026


## నో పర్మిషన్... నో యాక్షన్...

# అధికారుల తీరు....

**బెల్ట్ షాపులపై దృష్టి సారించడంలో నిర్లక్ష్యం...**
**తనిఖీలు తగ్గడంతో అక్రమ మద్యం విక్రయాలు పెరుగుతున్నాయని ఆరోపణలు...**
**బంధువేల కస్టమర్ల రద్దీతో లాభాల దండుకోలు...**
**సాధారణ ధరల కంటే డబుల్ రేట్లతో బెల్టుల విక్రయాలు....**
**అధికారుల తనిఖీలు లేకపోవడంతో విచ్చల విడితనం...**
**ఉదయం నుంచి కస్టమర్లతో కిటకిటలాడిన బెల్ట్ షాపులు...**
**వైన్స్ ల మాదిరిగా తలపిస్తున్న బెల్ట్ షాపులు..**
**అడిగే నాదుడే లేడు.... అమ్మేవారు జోరు...**

**అమీన్ పూర్ మేజర్ న్యూస్**

అమీన్ పూర్ జిహెచ్ఎంసి సర్కిల్ పరిధిలోని సుల్తాన్పూర్ మెడికల్ డివైస్ పార్క్, కిష్టారెడ్డిపేట్, అమీన్పూర్, వాణి నగర్ లల్లో బెల్ట్ షాపులు, మద్యం విక్రయాలు జోరుగా దందా కొనసాగిస్తున్నారు. గణతంత్ర దినోత్సవం వేల బెల్ట్ షాపుల్లో విచ్చలవిడిగా అమ్మకాలు, ఉదయం నుంచి కస్టమర్లతో కిటకిటలాడిన బెల్టు షాపుల దందా, గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుగుతున్న గాని బెల్టు దందా కు చెక్ పెట్టే నాథుడే కరువయ్యారు. నిత్యం



మిగతా 2 లో..

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



మిగతా 2 లో..

**పోలీసుల గౌరవ వందన స్వీకరణ...**
**స్వాతంత్ర్య సమరయోధులకు సన్మానం....**
**ప్రశంసా పత్రాలు అందజేత...**

**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్.....**

గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం

## రమణపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్న

**- తెల్లాపూర్ లో ప్రశాంత వాతావరణాన్ని చెడగొట్టొద్దు**
**- శాంతిభద్రతలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం**
**- మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు**

**రామచంద్రాపురం: మేజర్ న్యూస్**

సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం మండలం తెల్లాపూర్ జిహెచ్ఎంసి పరిధిలోని నైబర్ హుడ్ అసోసియేషన్ అధ్యక్షులు రమణను మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు పరామర్శించారు. తెల్లాపూర్ లోని మై ఫేర్ కు వెళ్లే దారిలో నిబంధనలను అతిక్రమించి ఎలాంటి పర్మిషన్ లేకుండా నిర్మిస్తున్న ఓ వర్గానికి చెందిన చిల్ల కట్టడంపై నైబర్ హుడ్ అసోసియేషన్ అధ్యక్షుడు రమణను ఓ వర్గానికి చెందినవారు దాడి చేయడం జరిగిందని వారు తెలిపారు. సోమవారం సాయంత్రం రమణకు, కాలనీల వాసులకు ఎంపీ రఘునందన్ రావు మద్దతుగా నిలిచారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ.. తెల్లాపూర్ మున్సిపాలిటీ



మిగతా 2 లో..

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు.

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**



**సంగారెడ్డి, మేజర్ న్యూస్ ప్రతినిధి....**

భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ప్రావీణ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లాలో వివిధ శాఖల ద్వారా అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి



మిగతా 2 లో..

### రూ. 4 కోట్ల తో సంగారెడ్డి పట్టణంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ప్రాంగణం లో

## నూతన భవన నిర్మాణం

**3.80 కోట్లతో సదాశివపేట పట్టణం లో నూతన ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నిర్మాణం**
**ఆర్ అండ్ బి శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ని కలిసి ప్రతిపాదనలు అందించిన జగ్గారెడ్డి**

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

సంగారెడ్డి, సదాశివపేట పట్టణాల్లో నూతన ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ల నిర్మాణానికి త్వరలో నిధులు మంజూరు కానున్నాయి. సదాశివపేట పట్టణం లో ఆర్ అండ్ బి గెస్ట్ బిల్డింగ్ శిథిలావస్థకు చేరుకుంది. ఆ బిల్డింగ్ స్థానం



మిగతా 2 లో..

# జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



(మొదటి పేజీ తరువాయి..)

రోజున పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హైమావతి ముఖ్య అతిథిగా హాజరై పోలీసుల గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాక ఆవిష్కరణ చేసి జిల్లా ప్రజలను ఉద్దేశించి జిల్లా ప్రగతి మరియు ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల పై ప్రసంగించారు. ఈ సందర్భంగా కమిషనర్ ఆఫ్ పోలీస్ సాధన రష్మీ పెరుమాళ్ తో కలిసి స్వాతంత్ర సమరయోధులు వెంకటాచారి, పద్మలను సన్మానించి తెలంగాణ మోడల్ స్కూల్ ఇబ్రహీం నగర్, గవర్నమెంట్ గర్ల్స్ హై స్కూల్ సిద్దిపేట, తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్ ఏంసన్పల్లి, జడ్పీహెచ్ఎస్ చిన్నకోడూరు, తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ జగదేవపూర్ ( కొండపాక), తెలంగాణ సాంఘిక సంక్షేమ వసతి గృహం సిద్దిపేట విద్యార్థులచే నిర్వహించబడిన సాంస్కృతిక కార్యక్రమాలు, గృహ నిర్మాణం, విద్యుత్తు, ఆర్టీసీ, రవాణా, వ్యవసాయం, ఉద్యానవనం, గ్రామీణ అభివృద్ధి, సహకార, అటవీ శాఖలు మరియు లీడ్ బ్యాంక్ ద్వారా ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను కళ్ళకు కట్టినట్టు చూపించిన శకటాల ప్రదర్శనను తిలకించారు. ఉత్తమ సేవలను అందించిన 181 మంది ప్రభుత్వ ఉద్యోగులకు, సాంస్కృతిక ప్రదర్శనలు ప్రదర్శించిన విద్యార్థులకు, బహుమతులను పొందిన వైద్య ఆరోగ్యశాఖ, వ్యవసాయ శాఖ, అటవీశాఖ శకటాలకు ప్రశంస పత్రాలను ప్రధానం చేశారు. తదనంతరం పోలీస్, వ్యవసాయ, ఉద్యానవన మరియు పట్టు పరిశ్రమ, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, మెప్మా, చేనేత మరియు జౌలి, జిల్లా సంక్షేమ శాఖ ఎస్సీ, ఎస్టీ, బీసీ కార్పొరేషన్ లు, లీడ్ బ్యాంకు, పౌరసరఫరాలు, సహకార, అగ్రికల్చర్ మార్కెటింగ్, కార్మిక, మిషన్ భగీరథ, ఎస్సీ అభివృద్ధి, రెడ్కో, వైద్య ఆరోగ్యశాఖల ద్వారా ఏర్పాటుచేసిన స్టాళ్లను సందర్శించి ఆ స్టాళ్లలో ఏర్పాటుచేసిన వివిధ ప్రదర్శనలను తిలకించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్, ఆర్డీవోలు, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో, వివిధ శాఖల మరియు కలెక్టరేట్ అధికారులు సిబ్బంది, పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు, తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు, జిల్లా ప్రజల తదితరులు పాల్గొన్నారు.

# రూ. 4 కోట్ల తో సంగారెడ్డి పట్టణంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ప్రాంగణం లో నూతన భవన నిర్మాణం

(మొదటి పేజీ తరువాయి..)

లో రూ. 3.80 కోట్లతో నాలుగు సూట్ రూం లతో కూడిన నూతన గెస్ట్ హౌస్ నిర్మాణానికి అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. సంగారెడ్డి పట్టణం జిల్లా కేంద్రం కావడం తో వివిఐపి, విఐపి ల తాకిడి ఎక్కువగా ఉంటోంది. ఇప్పుడున్న గెస్ట్ హౌజ్ సరిపోవడం లేదు. దీనికి అదనంగా అదే ప్రాంగణం లో నాలుగు సూట్ రూం లతో కూడిన మరో గెస్ట్ హౌస్ నిర్మాణానికి రూ.4 కోట్లతో అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. జగ్గారెడ్డి స్వయంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఇంటికి వెళ్లి ప్రతిపాదనలు అందించారు. జగ్గారెడ్డి ప్రతిపాదనలు ఆమోదించి వీలైనంత త్వరగా నిధులు మంజూరు చేయాలని ఆర్ అండ్ బి ఉన్నతాధికారులను మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశించారు.




# పాఠశాల విద్యార్థులకు ప్లేట్స్ గ్లాసులు పంపిణీ చేసిన గ్రామ సర్పంచ్..

**రామాయంపేట మేజర్ న్యూస్**

నిజాంపేట మండల పరిధిలోని తిప్పనగుల్ల గ్రామంలో 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా యుపిఎస్ ఉన్నత పాఠశాల గ్రామ సర్పంచ్ మంగిలిపల్లి మంజులరమేష్, 7వవార్డుమెంబర్ ఆబోతు ముత్యాలు ఆధ్వర్యంలో పాఠశాలలోని విద్యార్థులకు సుమారు 60 మందికి ప్లేట్లు గ్లాసులు బహుమతిగా అందజేయడం జరిగింది. రానున్న రోజుల్లో గ్రామాన్ని మరింత అభివృద్ధి పరిచేందుకు తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్ రాహుల్ రాజ్విద్యార్థినీ విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్నులు అందించిన కలెక్టరేట్ దంపతులు

**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి...**



77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు .విద్యార్థిని విద్యార్థులకు మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాజ్యాంగ విలువలతో సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా జిల్లా ప్రగతి పదంలో నడవాలని అందుకు అధికారులు అందరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సైన్స్ అధికారి రాజిరెడ్డి, క్యాంపు కార్యాలయ సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నో పర్మిషన్... నో యాక్షన్... అధికారుల తీరు...

(మొదటి పేజీ తరువాయి..)

అమీన్పూర్ జిహెచ్ఎంసి పరిధిలోనీ పలు కాలనీలలో దర్శనమిస్తున్న బెల్ట్ దందా నడుస్తున్న గాని అధికారులు మాత్రం ఆఫీసులకు పరిమితం అవుతున్నారు. తనిఖీలు తగ్గడంతో అక్రమ మద్యం విక్రయాలు పెరుగుతూనే, ఉన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి, బెల్ట్ షాపులపై దృష్టి సాధించడంలో నిర్లక్ష్యం వహిస్తున్న ఎక్సైజ్ అధికారులు, అని కాలనీల ప్రజలు వాపోతున్నారు. ఫిర్యాదులు వచ్చిన స్పందన లేకపోవడం గమనర్వం అంటూ ముక్కున వేలేసుకుంటున్నారు. గణతంత్ర దినోత్సవాన్ని అవకాశం గా మార్చుకుంటున్న బెల్టు షాపులు విచ్చలవిడి రేట్లతో అమ్మకాలు మొదలు పెడుతున్నారు. సాధారణ ధరలకంటే డబుల్ రేట్లతో కష్టమర్లను బురిడీ కొట్టిస్తూ అందిన కాడికి దండుకుంటున్నారు. తక్షణమే జిల్లా అధికారులు పట్టించుకోని పటాన్చెరువు నియోజకవర్గ వ్యాప్తంగా బెల్టు షాపులపై కొరడా రులిపించాలని వేడుకుంటున్నారు.

# రమణపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్న

(మొదటి పేజీ తరువాయి..)

పరిధిలోని గ్రేటర్ కమ్యూనిటీలలో ఈ ప్రాంతంలో చాలామంది ఎంతో డబ్బును వెచ్చించి ప్లాట్లు కొనుక్కొని ఆనందంగా ఉందామనుకుంటున్నారని తెలిపారు. పెద్ద పెద్ద కంపెనీలు నిర్మాణాలు నిర్మిస్తూ ఓ పక్క పొల్యూషన్, మరోపక్క ఆర్ఎంసి వాహనాలతో ఇక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడ జరుగుతున్న నిర్మాణాలలో రోహింగ్యాలు ఎంతమంది, ఏ దేశస్తులు, వీరికి కనీసం ఆధార్ కార్డు అయినా ఉందా అని చెక్ చేయకుండా ఇక్కడ పోలీసుల వ్యవహార శైలిని తప్పుపట్టారు. కట్టడాన్ని వ్యతిరేకిస్తున్న క్రమంలో రమణపై జరిగిన దాడిని స్థానిక పోలీసులు ప్రత్యర్థులపై కేసు నమోదు చేయకపోవడం ఏంటని ప్రశ్నించారు. జరుగుతున్న కట్టడం రోడ్డుపైకి వస్తే భవిష్యత్తులో దాన్ని తొలగించడం ఒక పెద్ద పంచాయితీ పెట్టాల్సి వస్తదని, ఇప్పుడే దాన్ని కట్టడి చేయాలని హితవు పలికారు. కాలనీవాసులకు ఎలాంటి ఇబ్బంది కలిగిన అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఎంతటి వారైనా సరే తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో ప్రశాంత వాతావరణమును చెడగొడితే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం శాంతిభద్రతల విషయంలో పూర్తిగా విఫలమైంది ధ్వజమెత్తారు. రమణపై దాడి చేసిన వ్యక్తులు ఉన్న వెంటనే అరెస్ట్ చేయాలని, లేనిపక్షంలో కాలనీల ప్రజలందరితో కలిసి కార్యాచరణ ప్రకటిస్తానని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నైబర్ హుడ్ అసోసియేషన్ అధ్యక్షులు రమణ, తెల్లాపూర్ మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షులు రాంబాబు గౌడ్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ మల్లేపల్లి బుచ్చిరెడ్డి, వివిధ కాలనీలకు చెందిన అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు.

(మొదటి పేజీ తరువాయి..)

కార్యక్రమాలు, సాధించిన ప్రగతి వివరాలను సంక్షిప్తంగా వివరించారు. వేడుకల్లో భాగంగా డీఆర్డీఓ, హౌసింగ్, వైద్య ఆరోగ్య శాఖ, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, అగ్నిమాపక శాఖ, మహిళా శిశు సంక్షేమం, దివ్యాంగులు,వయోవృద్ధుల సంక్షేమ శాఖ, పోలీస్, రవాణా శాఖల ఆధ్వర్యంలో శకట ప్రదర్శనలు నిర్వహించారు. స్వాతంత్ర్య సమరయోధులను ఘనంగా సన్మానించారు. వివిధ పాఠశాలల విద్యార్థులు సాంస్కృతిక నృత్య ప్రదర్శనలతో ప్రేక్షకులను అలరించారు. ఉత్తమ సేవలు అందించిన అధికారులు, ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి ప్రశంసా పత్రాలను అందజేశారు. పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్న ఆరు పాఠశాలలకు ప్రశంసా పత్రాలు ప్రదానం చేశారు. ఉత్తమ శకటాలుగా ఎంపికైన డీడబ్ల్యూఓ, డీఆర్డీఓ, జిల్లా రవాణా శాఖ, పోలీస్ శాఖలకు జ్ఞాపికలు, సర్టిఫికెట్లు అందజేశారు. కులాంతర వివాహాలు చేసుకున్న 41 జంటలకు ఒక కోటి రెండు లక్షల 50వేల రూపాయల చెక్కును అందజేశారు. తొమ్మిది మంది దివ్యాంగులకు ఉచితంగా ఉపకరణాలు పంపిణీ చేశారు. వీరిలో ఐదుగురికి ల్యాప్‌టాప్‌లు, ఒకరికి ట్యాబ్, ముగ్గురికి 5జీ మొబైల్ ఫోన్లు అందజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్, టి జి ఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జయప్రకాశ్ రెడ్డి లు వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్లు మాధురి, పాండు, సబ్ కలెక్టర్ ఉమా హారతి, రెవిన్యూ డివిజనల్ అధికారులు రాజేందర్, దేవుజా, అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరణ



**పటాన్ చెరు, మేజర్ న్యూస్..**

.77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇంద్రేశం మున్సిపాలిటీ పరిధిలోని వరసిద్ధి వినాయక వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి దేశభక్తి నినాదాలతో పరిసరాలను ఉత్సాహంతో నింపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు ప్యాట నవీన్ చారి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు, బాధ్యతలను ప్రతి భారతీయుడు గౌరవించాలని ఆయన అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల వల్లనే నేడు దేశం ఈ స్థాయికి చేరుకుందని, వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత యువతపై ఉందని పేర్కొన్నారు. దేశభక్తి మాటల్లో కాకుండా సేవా కార్యక్రమాల రూపంలో కనిపించాలన్నారు. సమాజ హితమే లక్ష్యంగా వరసిద్ధి వినాయక వెల్ఫేర్ అసోసియేషన్ నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందుకు సాగుతుందని తెలిపారు. విద్య, ఆరోగ్యం, పేదల సంక్షేమం వంటి రంగాల్లో అసోసియేషన్ పాత్ర మరింత విస్తరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు, ప్రధాన కార్యదర్శి రాచర్ల అనిల్ కుమార్, కోశాధికారి వేణుగోపాల్, ఉపాధ్యక్షులు భూపిన్ కుమార్, కార్యదర్శులు నోముల చండీశ్వర్, నరేష్ కుమార్, శ్రవణ్ చారి, సీలంకోటి కోటి ఆనంద్, రాజేష్, సునీల్, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ గీతం ఆలపించారు. అనంతరం గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమం ప్రశాంతంగా, సాంప్రదాయబద్ధంగా ముగిసింది.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**గజ్వేల్, మేజర్ న్యూస్ :**



సిద్దిపేట జిల్లా కొడకాండ్ల గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ప్రధానోపాధ్యాయులు మధునాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి. దేశభక్తి వాతావరణం నెలకొన్న ఈ వేడుకలు గ్రామ ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా విద్యార్థులు భారతమాత, ఝాన్సీ లక్ష్మీబాయి, చాకలి ఐలమ్మ, సుభాష్ చంద్రబోస్ వంటి మహానుభావుల వేషధారణలో ప్రదర్శనలు ఇచ్చి అందరి మన్ననలు పొందారు. చిన్నారుల దేశభక్తి భావన, ఆత్మవిశ్వాసంతో కూడిన ప్రదర్శనలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థులు దేశభక్తి గీతాలు, పాటలు, ప్రసంగాలతో కార్యక్రమానికి మరింత శోభను చేకూర్చారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గుర్తు చేస్తూ చేసిన ప్రసంగాలు హాజరైన వారిలో దేశభక్తిని రగిలించాయి. అలాగే గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలలో నిర్వహించిన వివిధ క్రీడా పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతుల ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించేలా బహుమతుల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఉప సర్పంచ్, ఏఎంసి చైర్మన్ కళ్యాణి, గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు రెహాల, కల్పన, సాధన, సాయి ప్రియ తదితరులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.


## LOSS OF DOCUMENTS

I, Kammagani Manohar, S/o. Chandraiah, Occ: Pvt, Employee, R/o.H.No. 8-7/1, Rama Nilayam, Isnapur (V), Patancheru (M), Sangareddy District,. I have lost/misplaced my Original Sale Deed vide No. 490 of 2004, Sy No. 562/B1 & 560/B2 from Hyderabad to Isnapur Village in Bus comes under Patancheru PS, situated at Palakurthi Village and Mandal, Janagam, TS. If found please contact above Address.


# యువకాళోజి యూత్ అద్వర్యంలో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు.

**చేర్యాల /మేజర్ న్యూస్**

చేర్యాల మండలం కడవేరుగు గ్రామంలో యువకాళోజి యూత్ అస్సోసియేషన్ ఆధ్వర్యంలో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని గ్రామంలో ముడు రంగుల జెండా ను అధ్యక్షులు ఆరుట్ల కిషన్ ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తాళ్లపల్లి రమేష్, ఉపసర్పంచ్ జంగ సురేందర్, వార్డు సభ్యులు, యువకాళోజి యూత్ ఉపాధ్యక్షులు రాగుల రాజు, కోశాధికారి రాకేష్, కార్యదర్శి నౌషద్, ఉప కార్యదర్శి కిరణ్, యూత్ సభ్యులు ,గ్రామ ప్రజలు,విద్యార్థులు పాల్గొన్నారు.



# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని జంమ్గి గ్రామ చౌరస్తా సమీపంలో గల శ్రీ స్వామి వివేకనంద పాఠశాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. శ్రీవివేకానంద పాఠశాల చైర్మన్ శ్రీ పట్లొల్ల శంకర్ జాతీయ పతాకం ను ఆవిష్కరించారు. అనంతరం శ్రీ గోపాల్ , శంకర్ ప్రిన్సిపాల్ శ్రీమతి లీన శ్రీమతి సంతోషి విద్యార్థుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. తదనంతరం ఏర్పాటు చేసిన పట్లల్ల ఫంక్షన్ హాల్ లో సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ఎంతో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామ సర్పంచ్లు, ప్రజా ప్రతి నిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు. యువకులు పాల్గొన్నారు. మధ్యాహ్నం సమయం లో పాఠశాల కరస్పాండెంట్ శ్రీ పట్లోల్ల విఠల్ అందరికీ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శ్రీ విఠల్ , జాంబ్గి గ్రామ సర్పంచ్ శ్రీ తిరుమల నవీన్ కుమార్ ఉప సర్పంచ్ శ్రీ రాజేశ్వరినర్శింలు, శ్రీ విఠల్ రెడ్డి పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి లేన , సంతోషి నాగయ్య , ఉపాధ్యాయుల బృందం తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు

**నిజాంపేట్ మేజర్ న్యూస్**

నిజాంపేట్ మండల్ బాచేపల్లి గ్రామంలో 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా సోమవారం గ్రామ సచివాలయంలో మొదలుకొని జడ్పిహెచ్ఎస్ పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాల లిటిల్ ఫ్లవర్ స్కూల్ లో సొసైటీ కార్యాలయం వద్ద ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించి గ్రామ ప్రజలకు ప్రతి ఒక్కరికి స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు అనంతరం పలు పాఠశాల యొక్క విద్యార్థులు మరియు విద్యార్థిని నృత్య ప్రదర్శనను ప్రదర్శించారు అలాగే మొదటిసారిగా గ్రామ సభ నిర్వహించి గ్రామంలో ఉన్న పలు సమస్యల మీద చర్చించి మైనార్టీ సోదరులతో కలిసి వారికి ఈద్గ (ప్రార్థన) స్థలానికి మన గ్రామంలో కేటాయించాలని మరియు కబ్రస్థాన్ కు మిగిలిన ప్రహరీ గోడ నిర్మాణానికి కావలసిన నిధులను మంజూరు చేయవలసిందిగా నారాయణఖేడ్ శాసనసభ్యులు సంజీవరెడ్డినీ కలిసి విన్నవించుకోవడం జరిగింది దానికి ఎమ్మెల్యే సంజీవరెడ్డి సానుకూలంగా స్పందించారు ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ రమేష్ గ్రామ సర్పంచ్ లక్ష్మి తనయుడు శ్రీకాంత్ ఉపసర్పంచ్ పెంటయ్య మరియు గ్రామపంచాయతీ కార్యవర్గ సభ్యులు గ్రామ పెద్దలు యువత ప్రజలు మైనారిటీ సోదరులు తదితరులు పాల్గొన్నారు

# పారిశుధ్య కార్మికులకు షానిటేషన్ కిట్లు,యూనిఫామ్ పంపిణీ.....

**మద్దూర్/మేజర్ న్యూస్....**

మండలంలోని బైరాన్ పల్లి గ్రామంలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులకు సోమవారం గ్రామ సర్పంచ్ బర్మ రాజమల్లయ్య శానిటేషన్ కిట్లతోపాటు యూనిఫామ్ లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల భద్రత కోసం 10 లక్షల అంత్యోదయ పారిశ్రామిక సురక్ష యోజన ప్రమాద బీమా చేసి పారిశుధ్య కార్మికులకు అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సిద్దులు, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, వార్డు సభ్యులు శ్రీను, ఆంజనేయులు, బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు ఇమ్మడి సంజీవరెడ్డి, గ్రామ అధ్యక్షుడు దాసరి పురుషోత్తం, నాయకులు నారదాసు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపిలో చేరిన సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు అందోల్ కృష్ణ

## కాంగ్రెస్లో బీసీలకు సముచిత న్యాయం చేయడం లేదని ఆరోపణ



**పుల్కల్ మేజర్ న్యూస్;**

చౌటాకూర్ మండల పరిధిలోని చెక్రియల్ గ్రామ మాజీ సర్పంచ్ సర్పంచ్ల ఫోరం ఐక్యవేదిక రాష్ట్ర మాజీ అధ్యక్షుడు అందోల్ కృష్ణ హైదరాబాదులోని బిజెపి కార్యాలయంలో మాజీ ఎంపీ బీబీ పాటిల్ ఆధ్వర్యంలో రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు రామ్ చంద్రరావు సమక్షంలో బిజెపిలో చేరారు. సర్పంచులకు నిధులు విధులు ఇతరత్రా హక్కుల సాధన కోసం అనేక పోరాటాలు చేశారు సామాజిక కార్యకర్త అన్న హజారే స్ఫూర్తితో రాష్ట్ర ఢిల్లీ స్థాయిలో ఉద్యమాలు చేపట్టి సర్పంచుల హక్కులను సాధించగలిగారు ప్రస్తుతం రాష్ట్ర కాంగ్రెస్లో అందోల్ నియోజకవర్గం లో బీసీలను అణగదొక్కే కార్యక్రమం జరుగుతుందని బీసీలను ఎదగకుండా చేస్తున్నారని కాంగ్రెస్ లో ఉన్నత వర్గాలకు ఎక్కువగా ప్రియార్టీ ఇస్తున్నారని మంత్రిపై ఆరోపణ చేశారు తాను సర్పంచుల హక్కుల కోసం గౌరవ వేతనం కోసం అనేక ఉద్యమాలు చేపట్టి అప్పటి సీఎం కేసీఆర్ చేత నెలకు 7000 రూపాయల వేతనం అందించడంలో క్రియాశీలక పాత్ర పోషించానని ఆయన తెలిపారు. తాను అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీలో కీలకమైన నాయకుడిగా ఉండి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజ నరసింహ గెలుపుకు కృషి చేశాన న్నారు అయినా మంత్రి బీసీ నాయకుడిగ నా ఎదుకుదలను అడ్డుకున్నాడే తప్ప ఎప్పుడు మంచి కార్యక్రమాలను చేస్తున్నానని ప్రోత్సహించలేదని మంది చెప్పే మాటలు విని మంచి నాయకులను ప్రజల్లో ఉండే నాయకులను అవమాన పరుస్తున్నాడని ఆవేదన చెందాడు మండలంలో నియోజకవర్గంలో బిజెపి అభివృద్ధి మరింత చేయడానికి కార్యకర్తలను కలుపుకొని వెళ్తానని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి, ఇతరత్రా జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగ పుస్తకాలు ప్రతి ఇంట్లో ఉండాలి

**మునిపల్లి మేజర్ న్యూస్ :**



మునిపల్లి మండలం లోని అల్లాపూర్ గ్రామంలో 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ రాసినటువంటి రాజ్యాంగం బుక్కులు ప్రతి ఇంట్లో ఉండాలని సర్పంచ్ నారాయణ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత పుస్తకాలు ప్రతి ఇంట్లో ఉండాలని సంకల్పం చేశారు ఇలా చేయడం వల్ల ప్రతి ఒక్కరికి జ్ఞానాన్ని పెంపొందించడం జరుగుతుందని అన్నారు ఇట్టి కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఇబ్రహీం, గ్రామ పెద్దలు గ్రామపంచాయతీ కార్యదర్శి లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు

# తహసిల్దార్ కార్యాలయం వద్ద గణతంత్ర దినోత్సవ వేడుకలు

**కొండాపూర్ మెజర్ న్యూస్**



మండల కేంద్రం కొండాపూర్లోని తాసిల్దార్ కార్యాలయం వద్ద 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ అశోక్ జాతీయ జెండాను ఎగురవేసి మాట్లాడారు. స్వతంత్రం కోసం ప్రాణాలు అర్పించిన మహనీయుల త్యాగాలు చిరస్మరణీయమని, వారి స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని భావితరాలకు ఉత్తమ భవిష్యత్తు నిర్మించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. రాజ్యాంగ విలువలను కాపాడుతూ దేశాభివృద్ధికి అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీడీవో సౌమ్యశ్రీ, ఉప తహసిల్దార్ వినయ్, ఆర్ఐ రాజు, సూపరిండెంట్ వేణుగోపాల్తో పాటు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మామిడి పల్లి గ్రామంలో పంచాయతీ కార్యాలయంలో ఘనంగా 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జాతీయ జెండాను ఎగురవేసిన గ్రామ సర్పంచ్ షబానా నాజ్ మహబూబ్ పటేల్ అలరించిన జాతీయ గీతం





**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని మామిడి పల్లి గ్రామంలో పంచాయతీ కార్యాలయం వద్ద సోమవారం నాడు 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు గ్రామ సర్పంచ్ షబానా నాజ్ మహబూబ్ పటేల్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు గ్రామ పెద్దలు విద్యార్థులు తదితరులు పాల్గొని జాతీయ గీతాన్ని ఆలపించారు గ్రామ యూత్ యువకులు విద్యార్థులకు నోట్ బుక్స్ మరియు పెన్నులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారికి గ్రామ సర్పంచ్ అభినందించి ఘనంగా శాలువతో సన్మాని ంచారు అనంతరం విద్యార్థులకు నోట్ బుక్స్ మరియు పెన్నులు బహుకరిం చారు ఈయొక్క కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ షబానా నాజ్ మహబూబ్ పటేల్, పంచాయతీ కార్యదర్శి బస్వరాజ్, ఉప సర్పంచ్ మహబూబ్ పటేల్ వార్డు సభ్యులు గ్రామ పెద్దలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు

# గణతంత్ర దినోత్సవ వేడుకలు

**న్యాల్కల్, సూర్య మేజర్ న్యూస్ :**

గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా సోమవారం మండల వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించి జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. ఇందులో భాగంగా తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ప్రభులు, ఎంపీడీఓ కార్యాలయంలో షా గుప్త ఇఫత్, ఎంఈఓ కార్యాలయంలో మారుతి రాథోడ్, హద్నూర్ పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ సుజిత్ తోపాటు ఆయా గ్రామ పంచాయతీల్లో సర్పంచులు జాతీయ జెండాను ఎగుర వేశారు. ఈ సందర్భంగా మహనీయులకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఉప తాసిల్దార్ రాజిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ గౌసోద్దీన్, ఎంపీఓ సౌజన్య , శ్రీనివాస్ రెడ్డి నాయకులు భాస్కర్ రెడ్డి, గిరీష్ రావు జోషి, సిద్ధి లింగయ్య స్వామి, భాస్కర్, భద్ర స్వామి, సతీష్ కులకర్ణి, ఇ సాశీ పటేల్, పడకంటి వెంకట్, మఠం శివకుమార్, ప్రవీణ్ ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# గణతంత్ర దినోత్సవ వేడుకలు

**రామచంద్రపురం మేజర్ న్యూస్**



గణతంత్ర దినోత్సవ సందర్భంగా రాజ్కుమార్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీ కాల్వగడ్డ రాజ్కుమార్ ఆధ్వర్యంలో ముతంగి డివిజన్ పరిధిలోని లిప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, స్టేషనరీ వస్తువులు, భోజనానికి ఉపయోగించే స్టీల్ ప్లేట్లు, స్టీల్ గ్లాసులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజ్కుమార్ ఫౌండేషన్ సభ్యులతో పాటు ముతంగి మాజీ సర్పంచ్ ఉపేందర్ గారు, గ్రామ పెద్దలు,కర్ధనూర్ మాజీ సర్పంచ్ భాగ్యలక్ష్మి సత్యనారాయణ గారు, ఉప సర్పంచ్ వడ్డే కుమార్ మాజీ వార్డు సభ్యులు, పాటి గ్రామ మాజీ సర్పంచ్ లక్ష్మణ్, మరియు గ్రామ పెద్దలు,పాటి గణపూర్ మాజీ సర్పంచ్ కాశీ రెడ్డి గారు, మాజీ వార్డు సభ్యులు బి. రాఘవేంద్ర గౌడ్, కృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
మంగళవారం 27 జనవరి 2026

# బిఆర్ఎస్ కు గుడ్ బై... కాంగ్రెస్ లోకి నాయకుల చేరిక...

## పిఎన్ఆర్ టౌన్షిప్ లో పార్టీ మార్పు... కాంగ్రెస్ గూటికి నేతలు...




**పటాన్ చేరు మేజర్ న్యూస్**

ఇంద్రేశం మున్సిపాలిటీ పరిధిలోని పిఎన్ఆర్ టౌన్షిప్ బిఆర్ఎస్ మాజీ ప్రెసిడెంట్ మురళి తన అనుచరులతో కలిసి సోమవారం బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి సుమారు 50 మంది నాయకులతో కార్యకర్తలతో కలిసి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ సమక్షంలో చేరారు.సందర్భంగా కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. ఇంద్రేశం మున్సిపాలిటీ పిఎన్ఆర్ టౌన్షిప్ మురళి అనుచరులకు నా ప్రత్యేక అభినందనలు అని తెలిపారు. బిఆర్ఎస్ ను వీడి పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరినందుకు వారికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుంది. ప్రజా సేవకు కాంగ్రెస్ వేదిక అనుకూలమని ఆయన అన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో మార్పుకు సంకేతాలు మొదలు అవుతున్నవి అని తెలిపారు. కాంగ్రెస్ బలపాట్ దిశగా కీలక అడుగు వేస్తుందని తెలిపారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకల్లో రెపరెపలాడిన తిరంగ పథకాలు...

## జాతీయ జెండాను ఆవిష్కరించిన మాజీ మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి...



**అమీన్ పూర్ మేజర్ న్యూస్**

గణతంత్ర దినోత్సవం సందర్భంగా అమీన్పూర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో ఏ ర్పా టు చే సి న కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి పాల్గొని జాతీయ జెండాను ఎగరవేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశభక్తిని నినాదాలతో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరుపుకున్నాం, అని తెలిపారు. రాజ్యాంగ విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడు దని అన్నారు. స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. జాతీయ జెండాకు గౌరవం ప్రతి ఒక్కరూ పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్,ఉపేందర్ రెడ్డి, గూడెం మధుసూదన్ రెడ్డి ,కృష్ణ,దాసు యాదవ్ ,తుమ్మల ప్రభాకర్ రెడ్డి, తుమ్మల ప్రతాపరెడ్డి, రుష్వంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ జెండాను ఆవిష్కరించిన... తాసిల్దార్ వెంకటేష్...

**అమీన్ పూర్ మేజర్ న్యూస్**



77 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం అమీన్ పూర్ మండల కార్యాలయం ఆవరణంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొన్న తహసిల్దార్ వై. వెంకటేష్ జాతీయ జెండాను ఎగరవేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జాతీయ గీతాలపనతో గణతంత్ర దినోత్సవ కార్యక్రమాలకు శ్రీకారం. రాజ్యాంగ విలువలను ప్రతి ఒక్కరు పాటించాలని ఆయన పిలుపునిచ్చారు. దేశభక్తి భావాన్ని తరతరాలకు అందించాలని అన్నారు. ప్రజాసేవే ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు .స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజాసేవే ప్రభుత్వ ఉద్యోగుల ప్రధాన బాధ్యత అని అన్నారు.

# ఘనంగా గణంత్ర దినోత్స వేడుకలు

**మునిపల్లి మేజర్ న్యూస్ :**



గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండల వ్యాప్తంగా సోమవారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగానే మండలంలోని పెద్దగోలాపురం జడ్పీహెచ్ఎస్ స్కూల్ లో 9వ తరగతి కి చెందిన సంధ్యా చేసిన భరత నాట్యం అందరికి ఆకట్టుకునేలా చేసింది. ఈ సందర్భంగా చిన్నారిని పెద్దగోపులారం మాజీ ఎంపీటీసీబుర్కల పాండు, పెద్దగోపులారం గ్రామ సర్పంచ్ బుడ్డ మల్లేశం, ఉప సర్పంచ్ బుర్కల లలితతోపాటు పాఠశాల అద్యాపక బృందం అభినందించి బహుమతిని అందజేశారు.

# ఘనంగా గణంత్ర దినోత్స వేడుకలు



**మునిపల్లి మేజర్ న్యూస్ :**

గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండల వ్యాప్తంగా సోమవారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగానే మండలంలోని చిన్నచెల్మెడలో గ్రామ సర్పంచ్ రుద్ర గాయత్రి కృష్ణ గ్రామపంచాయతీ ముందు జెండా ఆవిష్కరణ చేశారు అందులోనే భాగంగా పాఠశాలకు తన వంతు సహాయం మైకును బహుమతి ఇవ్వడం జరిగింది సర్పంచ్ రుద్ర గాయత్రి మాట్లాడుతూ పాఠశాలను ఇంకా అభివృద్ధి చేస్తామన్నారు ఇట్టి కార్యక్రమంలో మండల నాయకులు రుద్ర కృష్ణ, ఉప సర్పంచ్ రాములు, మాజీ సర్పంచులు బాలకృష్ణయ్య, విజయ భాస్కర్, వార్డ్ మెంబర్లు గ్రామ పెద్దలు యువకులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు...

## ఘనంగా ప్రభుత్వ కార్యాలయాలపై జాతీయపతాక ఆవిష్కరణ...

**అమీన్ పూర్ మేజర్ న్యూస్**

అమీన్ పూర్ జిహెచ్ఎంసి డివిజన్ పరిధిలో సోమవారం గణతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహణ, ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో జాతీయ జెండా ఆవిష్కరణ,జాతీయ గీతాలపనతో కార్యక్రమాలకు శ్రీకారం,దేశభక్తి నినాదాలతో మార్మోగిన ప్రాంగణాలు, జిహెచ్ఎంసి డివిజన్ కార్యాలయం ఆవరణంలో జాతీయ జెండాను పరిష్కరించిన డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్,ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి, శశిధర్ రెడ్డి, కృష్ణ , రుశ్వంత్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, మనోహర్, పవన్, తదితరులు పాల్గొన్నారు.



# కూరగాయల మార్కెట్ ను ప్రారంభించిన సర్పంచ్

**మేజర్ న్యూస్ పుల్కల్;**

చౌటకూర్ మండల పరిధిలోని బొమ్మరెడ్డి గూడెం లో సోమవారం నాడు నూతనంగా కూరగాయల మార్కెట్ ను గ్రామ పంచాయతీ పాలకవర్గం గ్రామ పెద్దల ఆధ్వర్యంలో సర్పంచ్ జైపాల్ నాయక్, ప్రారంభం చేశారు ఈ సందర్బంగా జైపాల్ నాయక్ మాట్లాడుతు గ్రామ ప్రజలు మార్కెట్ కు ఇతర గ్రామాలకు వెళ్లకుండా రవాణా భారం లేకుండా గ్రామంలోనే కూరగాయలు మార్కెట్ చేసుకునే విధంగా గ్రామ ప్రజల కోసం మార్కెట్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు చుట్టుపక్కల గ్రామాల గిరిజన తండాల వారు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రజని గోపాల్, ఆత్మ కమిటీ డైరెక్టర్ రాములు నాయక్, రవీందర్ నాయక్,మాజీ ఎంపీటీసీ సుదర్శన్,విశ్రాంత అధికారులు ఖోల విట్టల్,గోపాల్, వార్డు సభ్యులు గోపాల్, సుభాష్ నీలాబాయి రాజు, అశ్విత, మేనక,ప్రవంతి,గణపతి శారదా, సర్వన్ నాయక్, మూడ్ రమేష్, ముని లాల్, సురేష్, అకేష్, సంతోష్, ప్రేమ్ లాల్, రేణుక, రుక్మిణి సేవంత లు పాల్గొన్నారు.



# వాడ వాడలా గణతంత్ర సంబరాలు

## ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాలు ఆవిష్కరించిన అధికారులు



**జిన్నారం మేజర్ న్యూస్:**
జిన్నారం మున్సిపల్ పరిధిలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను అధికారులు, ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. మున్సిపల్ కేంద్రంలోని ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు ఆవరణలో జడ్జి పోలీసుల గౌరవ వందనం స్వీకరించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. పోలీస్ స్టేషన్ లో సిఐ రమణారెడ్డి సిబ్బందితో కలిసి జాతీయ జెండా ఎగరవేశారు. రెవెన్యూ కార్యాలయంలో సిబ్బందితో కలిసి తాసిల్దార్ దేవదాస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. మున్సిపల్ కార్యాలయం వద్ద కమిషనర్ తిరుపతి, నాయకులు సిబ్బందితో జాతీయ జెండా అవగతం చేసి వందన సమర్పణ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వ్యవసాయ గిడ్డంగి, ప్రభుత్వ జూనియర్ కళాశాల, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, గిరిజన గురుకుల పాఠశాల, బాలుర వసతిగృహం, ప్రభుత్వ ఉన్నత ప్రాథమిక పాఠశాలలు, యువజన సంఘాలు, ఆయా పార్టీ కార్యాలయాల వద్ద జెండా వందన సమర్పణ కార్యక్రమాలను అధికారులు ఉపాధ్యాయులు, నాయకులు, కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. ఊరు వాడ పట్టణం సర్వత్ర ర్యాలీలు సంబరాలతో పండుగ వాతావరణం నెలకొంది.

# మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జ్



**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**
మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా నారాయణఖేడ్ మున్సిపాలిటీలో నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశానికి సోమవారం హాజరై వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో ఖేడ్ మున్సిపాలిటీలో గులాబీ పార్టీ ఎగరడం ఖాయమని మున్సిపల్ చైర్మన్ పీఠం బిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుంటుంది అని ధీమా వ్యక్తం చేసిన మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి మరియు మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ జై జైపాల్ రెడ్డి తెలిపారు.మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ నాయకులు గతంలో మున్సిపాలిటీ ఉన్నదానిని గ్రామ పంచాయతీ గా క్రిందికి తీసుకోవచ్చారు ఎందుకంటే దోచుకోవడానికి ఉంటుందని, మన బిఆర్ఎస్ పార్టీ నేను నారాయణఖేడ్ గ్రామ పంచాయతీనీ మున్సిపాలిటీగా చేసుకున్నాం చాలా నిధులు తెచ్చాం,15 కోట్ల స్టార్ట్ 10 కోట్లు ఎస్డిఎఫ్3 కోట్లు, రూర్బన్ మహాప్రస్థానం, శ్మశానవాటిక, మంజూరు చేసుకున్నాం ఆక్సిజన్ పార్క్,5200 ఇండ్లకు మంచి నీటి కనెక్షన్,6 ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ కట్టించడం మరియు నారాయణఖేడ్ మధర్ అండ్ చైల్డ్ హాస్పిటల్ ఎస్టి గురుకుల పాఠశాల, మైనారిటీ గురుకుల పాఠశాల 795 డబల్ బెడ్ రూమ్ మంజూరు చేశాం, జాతీయ రహదారి 161బీ నిజాంపేట్ నుండి బీదర్ రోడ్డు, ఆర్డిఓ కార్యాలయాన్ని తెచ్చుకున్నాం. పట్టణంలో కరెంట్ లో ఓల్టేజ్ సమస్యను పరిష్కరించడం జరిగింది. డయాలసిస్ సెంటర్ తెచము. చాలా సీసీ రోడ్లు, మురికి కాలువల నిర్మాణం చేశాం. పట్టణాన్ని సుందరీకరణ చేపట్టినం అని తెలిపారు మాజీ జిల్లా పరిషత్ మున్సిపాలిటీ ఇంచార్జ్ చైర్మన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి మాట్లాడుతూ... గతంలో ఉద్యోగస్తులు ఇక్కడ పనిచేయాలి అంటే పనిష్మెంట్ కింద వచ్చారని భయపడేవారు. కానీ బై ఎలక్షన్ నుండి భూపాల్ రెడ్డి ఎన్నికైన నుండి నారాయణఖేడ్ రూపు రేఖలు మారాయి అన్నారు. కేసీఆర్ హరీశ్ రావు సహకారంతో కోట్ల రూపాయలు వెచ్చించి అభివృద్ధి చేసి చూపించారు. అనేక అభివృద్ధి పనులు మరియు అనేక పథకాలు పెట్టి అన్ని ప్రజల చెంతకే అన్నింటిని అందించడం జరిగింది. రెండు సంవత్సరాల కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కేసీఆర్ పైనే మాటల తూటాలు దించుతూ అభివృద్ధికి దూరంగా ఉంటూ అదే ఆసరా చేసుకొని మనం ప్రజలకు వివరిస్తూ ధైర్యంగా ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసిలు లక్ష్మీబాయి రవీందర్ నాయక్, నరసింహారెడ్డి, మాజీ ఎంపీపీ మహిపాల్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్, వైస్ చైర్మన్ పరశురాం, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, మాజీ కౌన్సిలర్ అభిషేక్ షెత్కార్, విఠల్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విజయ్ బుజ్జి మాజీ ఎంపీటీసీ ముజామిల్, మండల పార్టీ అధ్యక్షులు, వార్డ్ ఇన్చార్జులు, ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**రాయికోడ్ , సూర్య మేజర్ న్యూస్**
మండల కేంద్రమైన రాయికోడ్ లో ఛత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం నాడు శివాజీ చౌక్ వద్ద,వాల్మీకి మహర్షి మందిరం వద్ద యూత్ సభ్యులు, పెద్దలు,పిల్లలు,యువకులుస్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి పూజాకార్యక్రమాలు నిర్వహించి,జాతీయ జెండాను ఎగురవేసి,జాతీయ గీతాన్ని అలాగే వందేమాతర గీతం 150సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా వందేమాతర గీతాన్ని అలపించి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## ఘనంగా 'చిట్టి' జన్మదిన వేడుకలు

### శుభాకాంక్షలు తెలిపిన మంత్రి దామోదర



**అందోల్ మేజర్ న్యూస్:**
జోగిపేట మాజీ కౌన్సిలర్ చిట్టిబాబు జన్మదిన వేడుకలు స్థానిక ప్రజలు ఘనంగా నిర్వహించారు. సోమవారం 15,17 వార్డు లల్లో కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం వార్డులోని ఆడపడుచులకు సుమారు 400 చీరలు పంపిణి చేశారు. అయన జన్మదినం సందర్భంగా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ చిట్టి బాబుకు ఫోన్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. చిట్టిబాబు జన్మదిన సందర్భంగా ఆయా వార్డులలో స్థానిక ప్రజల తో కలిసి ప్రత్యేకంగా కేక్ కట్ చేశారు.

## ఉత్తమ సేవ పురస్కార్ అవార్డు అందుకున్న పుల్కల్ మండల సూపర్డెంట్ రాములు



**పుల్కల్ మేజర్ న్యూస్;**
సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండల ప్రజా పరిషత్‌లో సూపర్‌డెంట్‌గా విధులు నిర్వహిస్తున్న రాములుకు77వ, గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవ పురస్కర్ అవార్డుకు ఎంపికయ్యారు. సోమవారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన గణతంత్ర వేడుకలలో కలెక్టర్ ప్రవీణ్య, టీఎస్ఐఐసీ చైర్ పర్సన్ నిర్మలజగ్గారేడ్డిలు ప్రశంస పత్రం, అవార్డును అందజేశారు.

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**
నారాయణఖేడ్ నియోజకవర్గం భారత రాష్ట్ర సమితి కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి దేశ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ముఖ్యఅతిథిగా జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ నారాయణఖేడ్ మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి హాజరైనరు మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి మాట్లాడుతూ..స్వతంత్ర భారతదేశంలో రాజ్యాంగాన్ని అమలులోకి తెచ్చిన రోజుగా మనం గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యువ నాయకులు, సోషల్ మీడియా వారియర్స్, అభిమానులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు



# జిల్లా కలెక్టరేట్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు





**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...**

కలెక్టరేట్లో 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు.అనంతరం జాతీయ గీతాలాపనతో పాటు తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ..భారత రాజ్యాంగం అందరికీ సమాన హక్కులు, బాధ్యతలు కల్పిస్తుందని తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో ప్రతి ఉద్యోగి నిబద్ధతతో పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి, పాండు, జిల్లా అధికారులు, విద్యార్థులు, కలెక్టరేట్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



# గణతంత్ర దినోత్సవం వేళ...జాతీయ జెండాకు అవమానం

## చిరిగిన జెండా రెపరెపలాడిన వైనం

## కనీసం పట్టించుకోని అధికార యంత్రాంగం

**జిన్నారం మేజర్ న్యూస్:**

బొల్లారం డివిజన్ పరిధిలో నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవ సంబరాల వేల జాతీయ జెండాకు అవమానం జరిగింది. పాత బొల్లారం కుడి కుంట స్థానిక బతుకమ్మ ఘాట్ వద్ద ఏర్పాటు చేసిన భారీ జాతీయ జెండాకు అవమానానికి గుర్తైందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. ఓవైపు దేశమంతా గణతంత్ర వేడుకలు జరుపు కుంటుంటే కనీసం గణతంత్ర దినోత్సవం రోజున సైతం పట్టించుకోకుండా చిరిగిన జాతీయ జెండా రెపరెపలాడిన సంఘటన చోటు చేసుకుందని స్థానిక ప్రజలు వాపోతున్నారు. అధికారుల తప్పిదంతోనే ఇలాంటి ఘటనలు చోటు చేసుకుం టున్నాయని అంటు న్నారు. గౌరవించుకోవాల్సిన జాతీయ జెండాను అవమానపరిచారని చెబుతు న్నారు. జెం డాను అవమానించిన అధికారులపై ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



# ఘనంగా 77వ గణతంత్ర వేడుకలు

**జిన్నారం మేజర్ న్యూస్:**

బొల్లారం డివిజన్ పరిధిలో 77వ గణతంత్ర వేడుకలు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. పాత పురపాలక సంఘం ప్రభుత్వ కార్యాలయాల వద్ద జాతీయ జెండా రెపరెపలాడింది.సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డి.ప్రదీప్ కుమార్ మాజీ కౌన్సిలర్లతో కలిసి పాత మున్సిపల్ కార్యాలయ ఆవరణలోని మహాత్మా గాంధీ విగ్రహం ముందు జాతీయ జెండాను ఆవిష్కరించి మహాత్ముడికి నివాళులర్పించారు. వార్డులలో రెపరెపలాడిన జాతీయ జెండా...ఆయా పార్టీల కార్యాలయాల వద్ద, అదేవిధంగా పలు వార్డులలో స్థానికులు ఏర్పాటుచేసిన జాతీయ పతాకాలను కాంగ్రెస్ సీనియర్ నాయకులు,మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి,మాజీ జెడ్పిటిసి బాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు, స్థానిక నాయకులు ఆవిష్కరించి జెండా వందనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గణతంత్ర భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన సందర్భాన్ని జాతీయ పండుగల జరుపుకోవడం ఎందరో మహనీయులను గుర్తు చేసుకోవడమేనన్నారు. సర్వసత్తాక భారత గణతంత్ర రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరు గౌరవించాలన్నారు. అదే మహనీయులకు మనం ఇచ్చే నివాళి అన్నారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు, నాయకులు గ్రేటర్ టౌన్ అధ్యక్షులు పి.జైపాల్ రెడ్డి, ఆత్మ కమిటీ డైరెక్టర్, ఐఎన్టీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు పి .లక్ష్మారెడ్డి, మాజీ కౌన్సిలర్లు నరసింహ రాజు, నాయకులు రాజగోపాల్, యువ నాయకులు వి.ప్రవీణ్ రెడ్డి అధికారులు ఆర్వో నర్సింలు, మేనేజర్ మల్లికార్జున్, శానిటరీ ఇన్స్పెక్టర్ వినోద్, మహేందర్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది, కార్యకర్తలు, పట్టణ ప్రజలు, పాల్గొన్నారు.



# చేర్ల గోపులారంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**కొండాపూర్ మేజర్ న్యూస్**

77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని చేర్ల గోపులారం అంగన్వాడిప్రాథమిక పాఠశాలలో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంగన్వాడి, ప్రాథమిక పాఠశాల పిల్లలు దేశభక్తి మహనీయుల వేషధారణలో జాతీయ గీతాలాపన, దేశభక్తి పాటలు, నృత్యాలు, ఆటపాటలతో ప్రత్యేక కార్యక్రమాలు ప్రదర్శించి గ్రామస్తులను ఆకట్టుకున్నారు. అంగన్వాడి టీచర్ అనసూయ ఆధ్వర్యంలో నిర్వహించిన చిన్నారుల నృత్యాలు అందర్నీ అలరించాయి. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మహేశ్వరి సతీష్ విద్యార్థులకు పరీక్ష అట్టలు పంపిణీ చేశారు. పాఠశాలలో దీర్ఘకాలంగా ఉన్న నీటి సమస్యను అంతే పల్లి లక్ష్మయ్య సహకారంతో బోరు మోటర్లు బిగించడం ద్వారా పరిష్కరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్‌తో పాటు గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న డిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి



**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

సదాశివపేట పట్టణం లోని 20వ వార్డులో జనరల్ ఫండ్ ద్వారా లక్ష ఇరవై వేల రూపాయలతో బోరు పనులను టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ సదాశివపేటలో ఏ వార్డులో కూడా నీటి సమస్య లేకుండా చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం లో ఎలాంటి సమస్యలను ఎదుర్కోకుండా చూడటమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో సి డి సి చైర్మన్ గడిల రాంరెడ్డి, పట్టణ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పిల్లోడి విశ్వనాథం, మాజీ కౌన్సిలర్లు అరుణ్ కుమార్, నాగరాజు గౌడ్, రాయిపాడ్ రమేష్, కాంగ్రెస్ నాయకులు శంకర్ గౌడ్, నరసింహులు గౌడ్, ప్రశాంత్ గౌడ్ పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి ఫోన్ఈమెయిల్ సేవలు



**కొండాపూర్ మేజర్ న్యూస్**

మండలంలోని మల్కాపూర్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు గ్రామపంచాయతీ తరపున ప్రత్యేక ఫోన్ నంబర్ (8142111225), ఈమెయిల్ సేవలు, ఫిర్యాదులుసలహాల పెట్టెను అధికారికంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ అనిల్ కుమార్, ఉప సర్పంచ్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం కీలకమని, అందుబాటులోకి తీసుకువచ్చిన ఈ సౌకర్యాలను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు.వార్డు సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. ఈ సేవలతో గ్రామపంచాయతీప్రజల మధ్య సమన్వయం మరింత బలపడుతుందని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఖేడ్ పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం ఎమ్మెల్యే సంజీవరెడ్డి ఎంపీ సురేష్ కుమార్ షట్కర్






**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**

నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని సాయిబాబా ఫంక్షన్ హాల్ నందు సోమవారం మున్సిపల్ పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొన్న జహీరాబాద్ పార్లమెంట్ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి మాజీ జిల్లా ప్రణాళిక సంఘం సభ్యులు నగేష్ కుమార్ శేట్కర్అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల కాలంలోనే మున్సిపల్ పట్టణంలో అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగింది ప్రతి మున్సిపల్ వార్డులలో నాణ్యమైన మురికి కాలువలు మరియు సిసి రోడ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు మున్సిపల్ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని దీనికి అనుగుణంగానే అర్బన్ ఫారెస్ట్ మరియు చౌరస్తాల సుందరీ కరణ మరియు ఏ నాయకునికి కానీ ఏ పార్టీకి కానీ రానీ ఆలోచన మా కాంగ్రెస్ పార్టీ మరియు నేను పట్టణంలో ట్రాఫిక్ సమస్యను దృష్టిలో ఉంచుకొని నారాయణఖేడ్ పట్టణం చుట్టూ లింకు రోడ్డులను కలిపే రింగ్ రోడ్డు ను ఏర్పాటు చేస్తున్నామని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు కావున అందరం కలిసికట్టుగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించి ఖేడ్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేయాల్సిందిగా కార్యకర్తలకు ఎమ్మెల్యే సంజీవరెడ్డి సూచించారు ఈ కార్యక్రమంలో వారి వెంట మున్సిపల్ పట్టణ మాజీ కౌన్సిలర్లు మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది

## ఘనంగా జరుపుకున్న గణతంత్ర దినోత్సవం.

**వట్టిపల్లి ,సూర్య మేజర్ న్యూస్.**



వట్టిపల్లి మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ,ప్రభుత్వ కార్యాలయలలో 77,వ గణతంత్ర దినోత్సవాన్ని ఎంతో ఘనంగా జరుపుకున్నారు. వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు పురవీధులలో, భారత మాత కి జై, జై జై మాత భారత మాత, స్వాతంత్ర సమరయోధులు అమరహై ,అంటూ నినాదాలు చేస్తూ దేశభక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, గ్రామ చిన్న పెద్దలు, నాయకులు, విద్యార్థిని విద్యార్థులు అందరూ పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**కంది సూర్య మేజర్ న్యూస్**

కంది మండలంలోని కలివేముల గ్రామంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రామపంచాయతీ ఆవరణలో కార్యదర్శి చంద్రశేఖర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పవిత్ర మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మహేందర్ రెడ్డి స్థానిక బిఆర్ఎస్,కాంగ్రెస్ నాయకులు,గ్రామ పెద్దలు మహిళలు,యువకులు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.



## పోచమ్మ బస్తీలో గణతంత్ర సంబరాలు

**జిన్నారం మేజర్ న్యూస్:**



బొల్లారం డివిజన్ పరిధిలోని పోచమ్మ బస్తీలో యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఎండి ఇమ్రాన్ ఆధ్వర్యంలో జరిగిన గణతంత్ర దినోత్సవ సంబరాల్లో సీఐ ఎం.రవీందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ చంద్రారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం చేశారు. అనంతరం ముఖ్య అతిథులతో కలిసి అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేయగా, సిబ్బంది కోరిక మేరకు బీరువా ను విరాళంగా అందజేశారు. ఇమ్రాన్ సామాజిక సేవా కార్యక్రమాలను సీఐ ఎం.రవీందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ చంద్రారెడ్డిలు అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చంద్రారెడ్డి , వరప్రసాద్ రెడ్డి ,వెంకటయ్య , నరసింహా , నవీన్ రెడ్డి , మాజీ ఎంపీటీసీ రాజు , యువ నాయకులు అబ్దుల్ బషీర్ , ప్రవీణ్ రెడ్డి , శ్రీధర్ రెడ్డి , సంపత్ రెడ్డి , పండు , సత్యనారాయణ , సిద్దు , వినయ్ , ఆనంద్ , ఉమన్ , మహేందర్ , సోమేశ్ , అంగన్వాడీ సిబ్బంది , చిన్నారులు, బస్తి వాసులు, మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర వేడుకలు

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

సంగారెడ్డి పట్టణంలోని ఈలింగ్ ట్రీ హాస్పిటల్ లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ శివరాజ్, నిఖిత ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగరేసి ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే రెండు రోజులు విజయవంతంగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. తమ హాస్పిటల్ లో అన్ని వసతులు రోగులకు నాణ్యమైన ఆపరేషన్ పరికరాలు అందుబాటులో ఉన్నాయని,ఉన్నతమైన వైద్య సేవలు అందిస్తున్నామని సంగారెడ్డి ప్రజలు తమ సేవలను వినియోగించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## 16 వార్డు లో సొంత నిధులతో వాటర్ బోరు...

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

సదాశివపేట లోని 16 వార్డులో ప్రజల కోరిక మేరకు సొంత నిధులతో వాటర్ బోరు ఏర్పాటుచేయడం జరిగిందని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డు అభివృద్ధి లక్ష్యంగా ముందుకు పోతానని ఎల్లవేళలా వార్డు ప్రజలకు అండగా ఉండి తన వంతు నిస్వార్థ సేవలందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు పెద్దలు కొత్త గొల్ల సత్తయ్య యాదవ్. సున్నం కిరణ్. మల్లేశం. ఎల్లయ్య. విట్టల్. వెంకటేశం. కృష్ణ .కిష్టయ్య, అనంతయ్య. తదితరులు పాల్గొన్నారు.

## బొల్లారంలో బాక్స్ క్రికెట్ టోర్నమెంట్

**జిన్నారం మేజర్ న్యూస్:**




బొల్లారం డివిజన్ పరిధిలో గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని స్థానిక వి.వి.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో యువతకు బాక్స్ క్రికెట్ టోర్నమెంట్'ను ఫౌండేషన్ వ్యవస్థాపకులు వరప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ముఖ్య అతిధులగా మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి, మాజీ కౌన్సిలర్లు, స్థానిక నాయకులతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వరప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... టోర్నమెంట్'లో విజేతగా నిలిచిన మొదటి జట్టుకు ట్రోఫీతో పాటు పది వేల రూపాయలు(10,000/-) మరియి రన్నర్ అప్ జట్టుకు ట్రోఫీ మూడు వేల రూపాయల(3,000/-) నగదు బహుమతులను అందించి అభినందించారు. యువతకు క్రికెట్ పై ఉన్న మక్కువతో ఈ టోర్నీ నిర్వహించడం జరిగిందన్నారు. గెలుపోటములను పక్కనపెట్టి క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొని క్రీడా స్ఫూర్తిని చాటడంపై సంతోషం వ్యక్తం చేశారు. డివిజన్లో క్రీడా ప్రాంగణం అందుబాటులోకి తీసుకువచ్చేలా ప్రభుత్వ పెద్దలతో మాట్లాడతామని క్రీడాకారులకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా క్రీడాకారులు వరప్రసాద్ రెడ్డి'ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ నర్సింహారాజు, స్థానిక నాయకులు సంపత్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కృష్ణంరాజు, వెంకటయ్య, రాజ్ గోపాల్, చంద్రారెడ్డి, యువజన నాయకులు బషీర్, చక్రపాణి, పాండు, లక్కన్ సింగ్, దిగంబర్, ఇమ్రాన్, సాయి, నవీన్, ఆటో యూనియన్ నాయకులు, యువత, క్రీడాకారులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర వేడుకలు



**జిన్నారం మేజర్ న్యూస్:**

బొల్లారం డివిజన్ పరిధిలోని ఆరో వార్డు బాలాజీ నగర్ లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను కాలనీ ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుండ్ల మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాలనీవాసులు ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మహేందర్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... అత్యంత దృఢమైన లిఖితపూర్వకమైన భారత రాజ్యాంగం ఎంతో గొప్పది అన్నారు. రాజ్యాంగం పట్ల ప్రతి ఒక్కరు గౌరవ భావన కలిగి ఉండాలన్నారు. రాజ్యాంగ రచన చేసిన మహనీయులను కొనియాడారు. గ్రేటర్ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాలనీవాసులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర వేడుకలు

**కంది సూర్య మేజర్ న్యూస్**

కంది మండలం చేర్యాల గ్రామంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో కార్యదర్శి సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో సర్పంచ్ రేఖ వెంకట్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. సర్పంచ్ రేఖా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల కోరిక మేరకు ఈరోజు ఊరి చావిడి దగ్గర కూరగాయల మార్కెట్ ను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ ఆంజనేయులు, గ్రామ పెద్దలు యువకులు, మహిళలు వివిధ పాఠశాలల విద్యార్థులు యువజన సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర వేడుకలు

రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్



మండలంలోని మాటూర్ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద 77వ ఘనతంత్ర వేడుకలు గ్రామ సర్పంచ్ అధ్యక్షతన గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు పంచాయతీ కార్యాలయం నందు జాతీయ జెండా ఎగురవేసి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలోని పిల్లలకు వివిధ రకాల ఆట వస్తువులను బహుమతులుగా అందజేశారు ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ హాబీ బాబీ, పంచాయత్ కార్యదర్శి జావిద్ పాషా ఉప సర్పంచ్ బి. నాగరాజ్ వార్డ్ మెంబర్లు కాజామియా నర్సింలు పటేల్ మేస్త్రి నర్సింలు గ్రామ పెద్దలు హనుమన్న పటేల్ నాగరాజు పటేల్ ఖాసీం సాబ్ మాజీ ఎం పి టిసి చంద్రయ్య , తుల్జమ్మ రాజు తిప్పరాజు రాహుల్ పాఠశాల హెడ్మాస్టర్ రాజేందర్ ప్రసాద్ ముష్రఫ్ మడి అక్బర్ అలీ మన్సూర్ స్టాలిన్ ఏవన్ సలీం సిద్దు పటేల్ రాజిరెడ్డి లాలయ్య గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మొహమ్మద్ మక్సూద్ మాజీ సర్పంచ్ ప్రవీణ్ బిక్కయ్య పీరయ్య గ్రామపంచాయతీ వర్కర్ శివకుమార్ చంద్రయ్య రోజమ్మ నరసమ్మ గ్రామ ప్రజలు భారీగా హాజరై జాతీయ జెండాను ఎగరవేయడం జరిగింది

# అంబులెన్స్ ను ప్రారంభించిన, మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్.

వట్టిపల్లి ,సూర్య మేజర్ న్యూస్.



వట్టిపల్లి మండలంలోని నాగులపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ ,మేడికుంద భవాని నరేష్ గౌడ్, నల్ల వెంకటరెడ్డి ,మేడికుంద అనిల్ గౌడ్ కలసి ,గ్రామంలో అత్యవసర సర్వీసుల కొరకు స్వంత డబ్బులతో అంబులెన్స్ ను ఏర్పాటు చేసినారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా !ఈరోజు మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ చేతుల మీదుగా ,అంబులెన్స్ ను ప్రారంభించినారు. క్రాంతి కిరణ్ మాట్లాడుతూ! అత్యవసర సమయంలో పార్టీ భేదం లేకుండా అంబులెన్స్ ను ఎవరైనా వినియోగించుకోవచ్చు అన్నారు. అంబులెన్స్ ఏర్పాటు చేసినందుకు భవాని నరేందర్ గౌడ్ ,నల్ల వెంకటరెడ్డి, మేడికుంద అనిల్ గౌడ్ లకు, గ్రామ ప్రజలు ధన్యవాదములు తెలిపినారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# రామచంద్రారెడ్డి నగర్ కాలనీ అధ్యక్షునిగా వెన్నవరం మల్లారెడ్డి...



రామచంద్రాపురం మేజర్ న్యూస్

రామచంద్రాపురం డివిజన్ రామచంద్రారెడ్డి నగర్ కాలనీ అధ్యక్షునిగా వెన్నవరం మల్లారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాలనీలోని కమ్యూనిటీ భవనంలో సోమవారం ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో మల్లారెడ్డి కాలనీ అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మల్లారెడ్డి మాట్లాడుతూ కాలనీ అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, కాలనీ పెద్దల సహాయ సహకారాలు తీసుకొని ముందుకు పోతామని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పుష్ప నగేష్, మాజీ సర్పంచ్ రాజేశ్వర్ రెడ్డి, నాయకులు రామ్మోహన్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, వీరారెడ్డి, కుమార్ గౌడ్, నాగభూషణం, సుధాకర్ రెడ్డి, యాదవ రెడ్డి, మల్లారెడ్డి, జగన్మోహన్ రెడ్డి, సుభాష్ రెడ్డి, విశ్వనాథం కాలనీవాసులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి మున్సిపాలిటీ లోని 9 వ వార్డులో 6 సిసి రోడ్లకు శంకుస్థాన చేసిన టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి

సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్

సంగారెడ్డి పట్టణం లోని 9 వ వార్డు లో ఆరు సిసి రోడ్డు పనులకు టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి శంకుస్థాపన చేశారు. కాంగ్రెస్ నాయకుడు, 9 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి శ్రీశైలం యాదవ్ స్వంత నిధులతో సి సి రోడ్ల నిర్మాణం చేపట్టారు. 9 వ వార్డులో ని ఆరు చోట్ల సి సి రోడ్ల నిర్మాణం చేపట్టనున్నారు.35 వార్డులో బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి 50 మంది చేరికసంగారెడ్డి పట్టణం లోని 35 వ వార్డులో బి ఆర్ ఎస్ పార్టీ కి చెందిన 50 మంది కార్యకర్తలు టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి ఆధ్వర్యం లో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు చిత్తారి యాదగిరి, జగన్, ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ లో చేరిన వారికి నిర్మలా జగ్గారెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమాలలో టీ పిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత్ కిషన్, కాంగ్రెస్ నాయకులు బొంగుల రవి, కూన సంతోష్, శ్రీశైలం, తులసి, చిత్తారీ యాదగిరి, జగన్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# నూతన బోర్లను ప్రారంభించిన సర్పంచ్ లక్ష్మీ భూమయ్య

కంది సూర్య మేజర్ న్యూస్

కంది మండలం చర్లగూడెం గ్రామంలో ఆయా వార్డుల ప్రజల అవసరాల కోసం నూతనంగా వేసిన బోర్లను గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని సోమవారం సర్పంచ్ లక్ష్మీ భూమయ్య ప్రారంభించారు. గ్రామంలో నీటి సమస్య లేకుండా చేస్తామని గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే తమ లక్ష్యం అని సర్పంచ్ లక్ష్మి భూమయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు గ్రామ పెద్దలు మహిళలు యువకులు పాల్గొన్నారు.

# ఉత్తమ సేవలకు గుర్తింపు... దేవాదాయ శాఖ ఈవోకు అవార్డు...



అమీన్ పూర్ మేజర్ న్యూస్

గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా బీరంగూడ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయ ఈవో శశిధర్ గుప్తకు దేవాదాయ శాఖ తరపున ఉత్తమ కార్యనిర్వహణ అవార్డు,అందజేసిన కలెక్టర్ ప్రవీణ్య,సందర్భంగా ఈవో శశిధర్ గుప్త మాట్లాడుతూ... గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఉత్తమ కార్య నిర్వహణ అవార్డు అందుకోవడం, కలెక్టర్ ప్రవీణ్య, నిర్మల జగ్గారెడ్డి చేతుల మీదుగా చాలా సంతోషంగా ఉందని ఆయన అన్నారు. ఉత్తమ సేవలకు గుర్తింపుగా ఈ పురస్కారం అందజేయడం జరిగిందని అన్నారు. రానున్న శివరాత్రి ఉత్సవాలకు భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని ఆయన తెలిపారు.

# బెల్ట్ షాపులపై పోలీసుల దాడులు

## భారీగా మద్యం పట్టివేత ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు




జిన్నారం మేజర్ న్యూస్

:పబ్లిక్ డే వేడుకల సందర్భంగా మద్య నిషేధం కొనసాగుతున్న నేపథ్యంలో అక్రమార్కులు దొడ్డి దారిన మద్యం విక్రయాలు అధిక ధరలకు అమ్ముతున్నారనే విశ్వసనీయ సమాచారంతో గ్రేటర్ బొల్లారం సిఐ ఎం.రవీందర్ రెడ్డి, ఎస్ఓటి, ఎక్సైజ్, పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. సంజయ్ మండల్, బంటారామ్ కృష్ణ ముందస్తుగానే మద్యం కొనుగోలు చేసి తమ బెల్టు షాపులలో అధిక ధరలకు విక్రయిస్తున్నారని తెలుసుకొని దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో సంజయ్ మండల్ నుంచి 63 బాటిల్స్, 21.840 మిల్లీ లీటర్ల మద్యం, బంటారాం కృష్ణ నుంచి 1043 బాటిల్ల మద్యం సీజ్ చేశారు. మద్యం విలువ మొత్తం 2,95,290 ఉంటుందని పోలీసులు వెల్లడించారు. ఇద్దరిపై పోలీసులు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు




**మార్కుక్ మేజర్ న్యూస్:**
-మర్కుక్ మండల వ్యాప్తంగా సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, విద్యా సంస్థలు, బ్యాంకులు, స్వచ్ఛంద సంస్థలు, రాజకీయ పార్టీలు, కార్మిక-రైతు సంఘాల కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాలాపన చేశారు. మండల రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ సునీత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్య పరిరక్షణపై మాట్లాడారు. ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో విక్రమ్ జెండా ఆవిష్కరణ చేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేలా అధికారుల సమన్వయంతో పని చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ దామోదర్ జాతీయ జెండాను ఆవిష్కరించి దేశ భద్రత, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్రను వివరించారు.గ్రామపంచాయతీల్లో సర్పంచులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించారు. పలు పాఠశాలల్లో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తి గీతాలు ప్రదర్శించడంతో వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు ఆయా శాఖల అధికారులు యువజన సంఘాల నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

## స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో మువ్వన్నెల జెండా ఆవిష్కరణ

**గజ్వేల్, మేజర్ న్యూస్ :**



సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని స్వర్ణకార సంఘం భవనం వద్ద 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ భవనంపై భారత జాతీయ పతాకాన్ని సంఘ అధ్యక్షుడు బాల్ చారి ఘనంగా ఆవిష్కరించారు. దేశ భక్తి భావం ఉట్టిపడేలా స్వర్ణకార సంఘం అధ్యక్షుడు జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాలాపన చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న సంఘ సభ్యులు, కార్యవర్గ సభ్యులు జాతీయ జెండాకు సెల్యూట్ చేసి గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను స్మరించుకోవాలని, ప్రతి ఒక్కరూ రాజ్యాంగ విలువులను కాపాడుతూ దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘం కార్యవర్గ సభ్యులు మురళి చారి, చంద్రశేఖరచారి, ఆంజనేయులు చారి, శ్రీనివాసాచారి, నరసింహాచారి, రమణాచారి, శ్రీకాంతాచారి, సుదర్శన్ చారి, సత్యం చారి, సంఘ పెద్దలు మరియు తోటి స్వర్ణకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం అందరికీ మిఠాయిలు పంపిణీ చేశారు.

# తెలంగాణ రాజ్యాధికారం పార్టీ కార్యాలయం ప్రారంభం

- గజ్వేల్ లో రానున్న మున్సిపల్ ఎన్నికల బరిలో టిఆర్పి
- బహుజనులకు రాజ్యాధికారమే ముఖ్య ఉద్దేశం
- జిల్లా అధ్యక్ష, ఉపాధ్యక్షులు బిక్షపతి, నర్సింగ్




**గజ్వేల్, మేజర్ న్యూస్ :**
తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపకులు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆదేశాల మేరకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ ప్రధాన కార్యదర్శి జ్యోతి పండల్, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు తుప్పతి బిక్షపతి, సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు పి నర్సింగ్ ల ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణ కేంద్రంలో గజ్వేల్ నియోజకవర్గ తెలంగాణ రాజ్యాధికార పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బహుజనులకు రాజ్యాధికారం కల్పించాలని ముఖ్య ఉద్దేశంతో తీన్మార్ మల్లన్న తెలంగాణ రాజ్యాధికార పార్టీ అని స్థాపించడం జరిగిందని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలు ఏకమై బహుజనులకు అధికారం దిశగా ముందుకు సాగాలని అన్నారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ గజ్వేల్ నియోజకవర్గంలో గజ్వేల్ లోని పార్టీ ఆఫీసు ఏర్పాటు చేయడం జరిగిందని, రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో తెలంగాణ రాజ్యాధికార పార్టీ పోటీకి సిద్ధంగా ఉంది అని తెలియజేస్తూ మున్సిపల్ లోని ప్రజలకు తెలియజేయ విషయం ఇప్పటివరకు వేరే పార్టీలో బీఫాంలో కోసం ఎదురుచూసే పరిస్థితి లేదని, రానున్న మున్సిపల్ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో తెలంగాణ రాజ్యాధికార పార్టీ పోటీ చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ బాబా, జిల్లా యూత్ ప్రెసిడెంట్ కిషన్, జిల్లా సహాయ కార్యదర్శి గాలింక స్వామి, మహిళా అధ్యక్షురాలు తుప్పతీ శ్వేత, ఉపాధ్యక్షురాలు మౌనిక, వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం వెంకటేష్, సిద్దిపేట జిల్లా రైతు సమితి అధ్యక్షులు రమేష్, సోషల్ మీడియా సిద్దిపేట జిల్లా ఇన్చార్జ్ శ్రీకాంత్, రాయపోల్ మండల అధ్యక్షులు తుప్పతీ కనకయ్య, మర్కుక్ మండల అధ్యక్షులు అనిల్, జగదేవ్ పూర్ మండల అధ్యక్షులు గడ్డం సురేందర్, తూప్రాన్ మండల అధ్యక్షులు గణేష్, ములుగు మండల అధ్యక్షులు ప్రకాష్, మండల ప్రధాన కార్యదర్శి ప్రకాష్, రాజు, భాస్కర్, బిక్కు నరేష్, శ్రీకాంత్, నాగరాజు, శ్రీనివాస్, జగదేవ్ పూర్ మండల్ ప్రధాన కార్యదర్శి హరీష్, తదితరులు పాల్గొన్నారు.

# 2వ వార్డులో బీఆర్ఎస్ పార్టీ ముమ్మర ప్రచారం



## పోటీకి సిద్ధమంటున్న గోలి మమత సంతోష్

**గజ్వేల్, మేజర్ న్యూస్ :**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డులో బీఆర్ఎస్ పార్టీ నాయకులు గోలి మమత సంతోష్ తమ ఇంటింటి ప్రచారాన్ని ముమ్మరం చేశారు. వార్డులోని ప్రతి ఇంటినీ సందర్శిస్తూ, ప్రజల కష్టసుఖాలను అడిగి తెలుసుకుంటూ వారు ముందుకు సాగుతున్నారు. ఈ సందర్భంగా గోలి మమత సంతోష్ మాట్లాడుతూ గత 20 ఏళ్లుగా తాము వివిధ సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు చేరువయ్యామని, ఆ గుర్తింపుతోనే ప్రస్తుతం వార్డులో పర్యటిస్తున్నామని తెలిపారు. పార్టీ అధిష్టానం మరియు పెద్దలు ఆదేశిస్తే, రాబోయే ఎన్నికల్లో 2వ వార్డు నుండి బీఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని వారు ధీమా వ్యక్తం చేశారు. ప్రజల నుండి తమకు అపూర్వ స్పందన లభిస్తోందని, నిరంతరం ప్రజా సేవలో ఉంటూ వార్డు అభివృద్ధికి కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**గజ్వేల్, మేజర్ న్యూస్ :**



బయ్యారం గ్రామంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు గ్రామ సర్పంచ్ మైసని కళ్యాణి ప్రశాంత్, ఉపసర్పంచ్ మైపాల్ రెడ్డి, వార్డు సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు.
ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న దళిత సంఘాల ఐక్య కార్యాచరణ సమితి రాష్ట్ర కార్యదర్శి చిప్పల యాదగిరి మాట్లాడుతూ... 1950 జనవరి 26న భారత రాజ్యాంగాన్ని అమలు చేసిన అనంతరం భారతదేశం సర్వసత్తాక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా అవతరించిందన్నారు. రాజ్యాంగం దేశ పరిపాలన విధానం, శాసన, కార్యనిర్వాహక, న్యాయ వ్యవస్థల ఏర్పాటు, ఆయా వ్యవస్థల అధికారాలు బాధ్యతలను స్పష్టంగా నిర్దేశించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ మద్దూరి మల్లారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అల్లం బాల్ రెడ్డి, రవీందర్ రెడ్డి, నరసింహ రెడ్డి, పింకీ రాంరెడ్డి, మైసనీ మల్లయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు.

**చేర్యాల**
మండలం కడవేరుగు గ్రామంలో ఘనంగా 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రామపంచాయతిలో సర్పంచ్ తాళ్ళపల్లి రమేష్ గుప్తా జెండా ఆవిష్కరణ చేసారు. గ్రామ ప్రజలకు 77 వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే బ్రిటిష్ పాలన నుంచి స్వేచ్ఛ, స్వాతంత్ర్యం పొందడం కోసం తమ ప్రాణాలను అర్పించిన ఎందరో అమరవీరులకు నివాళులర్పిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ జంగ సురేందర్ ,వార్డు సభ్యులు ,గ్రామ పంచాయతి కార్యదర్శి వీరబాబు,అంగన్వాడి టీచర్లు ,ఆశ వర్కర్లు ,వివిధ సంఘాల నాయకులూ ,గ్రామ ప్రజలు,విద్యార్థులు ,గ్రామపంచాయతి సిబ్బంది పాల్గొన్నారు .



# కొక్కొండలో నీటి ఇబ్బందులు లేకుండా చర్యలు

## - 1వ వార్డు సభ్యుడు గోదా అరుణ్ యాదవ్

**గజ్వేల్, మేజర్ న్యూస్ :**



ములుగు మండల పరిధిలోని కొక్కొండ గ్రామంలో మిషన్ భగీరథ పైప్లైన్ ధ్వంసమవడంతో గ్రామంలోని 1వ వార్డు ప్రజలు తీవ్ర నీటి ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మూడు రోజులుగా మిషన్ భగీరథ నీరు సరఫరా కాకపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. ఈ విషయాన్ని గమనించిన స్థానిక 1వ వార్డు సభ్యుడు గోదా అరుణ్ యాదవ్ వెంటనే స్పందించి, ప్రజలకు నీటి కొరత తలెత్తకుండా సొంత ఖర్చుతో వాటర్ ట్యాంకర్ ద్వారా ఇంటింటికి నీటి సరఫరా చేయించారు. సోమవారం ఉదయం నుంచే నీటి ట్యాంకర్ ఏర్పాటు చేసి ప్రజల అవసరాలను తీర్చడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గోదా అరుణ్ యాదవ్ మాట్లాడుతూ.. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిరంతరం అందుబాటులో ఉంటాను. గ్రామంలో ఏ సమస్య ఉన్నా నా దృష్టికి తీసుకువస్తే త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తాను అని తెలిపారు. వార్డు సభ్యుడి చొరవ, బాధ్యతాయుత చర్యల వల్ల తక్షణమే నీటి సమస్య పరిష్కారమవడంతో 1వ వార్డు ప్రజలు గోదా అరుణ్ యాదవ్‌ను అభినందించారు. ప్రజల సమస్యల పట్ల స్పందించే నాయకుడిగా ఆయన చర్యలు గ్రామంలో మంచి స్పందనను పొందుతున్నాయని స్థానికులు అభిప్రాయపడ్డారు.

# ఉపాధి హామీ పథకం పునరుద్ధరించాలి

## -డీసీసీ జిల్లా ప్రెసిడెంట్ ఆంక్ష రెడ్డి

**సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్:**



కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపాధి హామీ పథకం పునరుద్ధరించాలని డీసీసీ జిల్లా ప్రెసిడెంట్ ఆంక్ష రెడ్డి అన్నారు. సోమవారం రూరల్ మండల పరిధిలోని బుస్సాపూర్, నారాయణ రావు పేట మండలంలోని కోదండరావు పల్లి గ్రామాలలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా జెండా అవిష్కరణ చేశారు. అనంతరం గ్రామంలోని రైతులు, ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం పునరుద్ధరించితేనే రైతులకు మేలు జరుగుతుందని అన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో సోనియా గాంధీ కృషివల్ల ఉపాధి హామీ హక్కు పథకం ద్వారా సంవత్సరానికి ప్రతి పేదవాడికి 150రోజుల పనిదినాలు కలిపించిందని ,వారు కోరుకున్న చోట పని కలిపించి పేదవారికి ఉపాధి కలిపించిందన్నారు .ఈ బీజేపీ ప్రభుత్వం తీసుకొస్తున్న చట్టం విబి జి రామ్ జీ చట్టం ద్వారా కేంద్రం నోటి ఫై చేసి ,బడ్జెట్ కేటాయిస్తే మాత్రమే ప్రజలకు పని లభిస్తుందన్నారు. ప్రజలు కోరుకుంటే పని కల్పించే పరిస్థితి నుండి ,ప్రభుత్వం ఎంపిక చేసిన ప్రాంతాల్లో మాత్రమే పని కల్పించే విదంగా ఉన్న ఈ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలనీ డిమాండ్ చేశారు. కొత్త చట్టం ద్వారా జరుగుతున్న మోసాన్ని ప్రజలకు వివరించి ,బీజేపీ ప్రభుత్వం పై పెద్దఎత్తున్న నిరసన కార్యక్రమాలు చేపడుతామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బుస్సాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ కేదారి సదాశివ రెడ్డి, సిద్దిపేట ఆర్టిఏ మెంబర్ సూర్య వర్మ, టిపిసిసి మెంబర్ దరిపల్లి చంద్రం, మార్కా సతీష్ డిసిసి వైస్ ప్రెసిడెంట్ మశీదా పాండు, మహిళా ఉపాధ్యక్షురాలు మంద వనజ, ఫిషరీస్ జనరల్ సెక్రెటరీ సురేష్, సిద్దిపేట రూరల్ మండల, గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, రైతులు,ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలు....

**మద్దూర్/మేజర్ న్యూస్...**



మద్దూర్ దూల్మిట్ట మండల కేంద్రాలతో పాటు ప్రభుత్వ కార్యాలయాల్లో గ్రామపంచాయతీ కార్యాలయాల్లో అంగన్వాడి హెల్త్ సెంటర్ కుల సంఘాల భవనాల వద్ద సోమవారం అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, జాతీయ జెండాలు ఎగురవేసి ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. మద్దూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ దామర మల్లేశం, తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ఏజి రహీం, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రామ్మోహన్,ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ మహేందర్, ఐకెపి కార్యాలయంలో ఏపిఎం ఖాత ప్రకాశం, పోలీస్ స్టేషన్ లో ఎస్సై ఆసిఫ్, ఎస్సీ హాస్టల్ లో వార్డెన్ చక్రధర్, దూల్మిట్ట విద్యుత్ కార్యాలయంలో ఏఈ రాజు, జాలపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కమలాకర్ యాదవ్, ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ లు పాఠశాలలను ప్రధానోపాధ్యాయులు, జాతీయ జెండాలు ఎగరవేసి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మద్దూరు మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జాతీయ జెండాను బిఆర్ఎస్ మద్దూరు మండల అధ్యక్షులు మేక సంతోష్ కుమార్ జెండాను ఆవిష్కరించి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు పాఠశాలల ఉపాధ్యాయులు అంగన్వాడి టీచర్లు ఉప సర్పంచ్లు వార్డు సభ్యులు వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఈశ్వర్ చరణ్ జన్మదిన వేడుకలు....

**కుకునూరుపల్లి/మేజర్ న్యూస్..**



అలయన్స్ క్లబ్ సిద్దిపేట జిల్లా గవర్నర్ గందె ఈశ్వర్ చరణ్ జన్మదినం సందర్భంగా కుకునూరుపల్లి మండల కేంద్రంలో సోమవారం పిఎన్ఆర్ సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబాలకు పోల్కంపల్లి దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం కుకునూరుపల్లి మండల అలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గందె ఈశ్వర్ చరణ్ నివాసం వద్దకు చేరుకొని ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ 69 వసంతాలు పూర్తిచేసుకుని 70వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్నందున కుటుంబ సభ్యులతో ఆయు ఆరోగ్యాలతో సుఖ సంతోశాలలో ఉండాలని భగవంతుడుని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లం కనకవ్వ ఐలయ్య శ్రీకాంత్ రెడ్డి వార్డు సభ్యులు గడ్డం నరేష్ మాజీ సర్పంచులు పోల్కంపల్లి జయంతి నరేందర్ ఆరేపల్లి మహదేవ్ గౌడ్ కందూరి ఐలయ్య మిట్టపల్లి ఋషి అలయన్స్ క్లబ్ సభ్యులు హాజిమొద్దీన్ సంపత్ కొంతం రాజు కర్ణాకర్ గౌడ్ రమేష్ యాదగిరి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు...

**బెజ్జంకి,మేజర్ న్యూస్:**



మండల పరిధిలోని గూడెం గ్రామంలో పంచాయతీ కార్యాలయం వద్ద 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సర్పంచుల ఫోరం అధ్యక్షుడు,గూడెం సర్పంచ్ గూడెల్లి శ్రీకాంత్, ఉపసర్పంచ్ యాలాల పర్శరాములు,పాలకవర్గ సభ్యుల ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. అలాగే ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రం,పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం, ఎమ్మార్పీఎస్, అంబేద్కర్ సంఘం,యాదవ సంఘం,కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయా సంఘాల అధ్యక్షులు,ఉపాధ్యాయులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించి జాతీయ గీతాలాపన చేశారు. స్వాతంత్రం కోసం పోరాడిన మహనీయులను స్మరించు కున్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవలను కొనియాడారు. అనంతరం ప్రభుత్వ పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రేవతి,ఉపాధ్యాయులు శ్రీనివాస్, అంగన్వాడీ ఉపాధ్యాయురాలు సరోజన,ఎస్ఎంసీ చైర్మన్ మానస ఆయా సంఘాల అధ్యక్షులు హన్మాండ్ల శ్రీనివాస్ రెడ్డి,మంకాలి బాబు, మంకాలి బాలయ్య,బోనాల తిరుపతి, బోనాల ఐలయ్య,గ్రామస్తులు పాల్గొన్నారు.

# వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన ఎంపీ.....

**మద్దూర్/దూల్మిట్ట మేజర్ న్యూస్...**

దూలిమిట్ట మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటుచేసిన వాటర్ ప్లాంట్ ను సోమవారం భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు సురక్షిత త్రాగునీటిని అందించాలని సదుద్దేశంతో గతంలో ఇచ్చిన హామీ మేరకు తన నిధుల నుండి లక్ష రూపాయల వ్యయంతో వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేసి ఈరోజు ప్రారంభించడం జరిగిందన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ జెడ్పిటిసి గిరి కొండల్ రెడ్డి, సర్పంచ్ లు గునుకుల లీల జగన్మోహన్ రెడ్డి, చెట్కూరి కమలాకర్ యాదవ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరుణాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న విద్యార్థుల నృత్యాలు.....

**పాఠశాల డైరెక్టర్.... సత్తు.మహిపాల్ రెడ్డి**
**పాఠశాల అభివృద్ధికి విరాళం ప్రకటించిన....**
**పాఠశాల పూర్వ విద్యార్థి.............దుబ్బరాజోళ్ళ, సంపత్**
**37 సంవత్సరాల నుండి అత్యుత్తమ ఫలితాలతో ......**
**విద్యారంగంలో రాణిస్తున్న ఏకైక విద్యా సంస్థ.....విజ్ఞాన భారతి..**




**మిరుదొడ్డి , మేజర్ న్యూస్......**

77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం రోజున మండల కేంద్రంలోని శ్రీ సీతా రాముల కల్యాణ మండపంలో విజ్ఞాన భారతి ఇంగ్లీష్ మీడియశీ విద్యార్థులు నిర్వహించిన సంస్కృత కార్యక్రమాలలో విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ సత్తు.మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి ఆర్ అంబేడ్కర్ కలలుగన్న సమానత్వం సమాజ నిర్మాణానికి అందరం కట్టుబడి ఉండాలని కోరారు.జాతి పునాదులైన సమానత్వం, స్వేచ్ఛ,న్యాయం, సోదరా భావం అనే నాలుగు స్తంభాలు దేశ భవిష్యత్తును మరింత ఉజ్వలంగా నిర్మించాలని ఆకాంక్షించారు.ఎందరో మహానుభావుల త్యాగ ఫలితమే స్వేచ్ఛా వాయువు అని అన్నారు.రాజ్యాంగం అందించిన మౌలిక హక్కులను కాపాడుకోవాలని పేర్కొన్నారు.ప్రాథమిక విధులను నిర్వర్తిస్తూ దేశాభివృద్ధికి కృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు.కర్తవ్యాలను గుర్తిస్తూ నిస్వార్థంగా సేవ చేయాలని అన్నారు.బిన్నత్వంలో ఏకత్వం అనేది భారత దేశానికి అందించిన వరం అని చెప్పారు.దేశ ప్రగతికి పునాదులైన రాజ్యాంగాన్ని గౌరవించాలన్నారు.మన త్రివర్ణ పతాకం మన దేశ గౌరవం అంటూ దేశాభివృద్ధికి కృషి చేయవలసిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.37 సంవత్సరాల నుండి ఏకైక యాజమాన్య సారధ్యంలో గ్రామీణ విద్యార్థులకు మెరుగైన విద్యను అందిస్తూ ఉత్తమ ఫలితాలను సాధిస్తుందన్నారు.పాఠశాల యాజమాన్యం అందిస్తున్న విద్యా సేవలను గుర్తించిన పూర్వ విద్యార్థి దుబ్బరాజోళ్ళ సంపత్ పాఠశాల అభివృద్ధికి గాను తన వంతుగా ఇరువై వేల రూపాయల విరాళం ప్రకటించినట్లు కు తెలిపారు. విరాళం ప్రకటించిన సంపత్ కు యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపారు .విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలను డైరెక్టర్ తిలకించి వారి కళా నైపుణ్యాలను అభినందించారు.అనంతరం పాఠశాల కరస్పాండెంట్ సత్తు సుజాత విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఆంజనేయులు, ఇంచార్జ ప్రిన్సిపాల్ సంపత్, ఉపాధ్యాయులు తిరుమల రాణి, మంగ, స్వప్న,జ్యోత్స్న, వాణి తో పాటు అధికారులు, అనధికారులు, ప్రజా ప్రతినిధులు,విద్యార్థులు పాల్గొన్నారు.







# ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డిని అడ్డుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు...





**దుబ్బాక మేజర్ న్యూస్..**

.దుబ్బాకలో గాంధీ సెంటర్ వద్ద గణతంత్ర వేడుకల్లో పాల్గొని ప్రభుత్వ విధానాలను ఎండగట్టిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడిచిపోయినా ఒక్క రూపాయి అభివృద్ధి జరగలేదన్నారు.రాష్ట్రంలో పాలనను గాలికి వదిలేసి ముఖ్యమంత్రి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారన్నరని ఆరోపించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడవద్దంటూ ఎమ్మెల్యేతో వాగ్వివాదానికి దిగిన కాంగ్రెస్ నేతలు ఈ సందర్భంలో కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ ఇది సమావేశాల వేదిక కాదని ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలనపై మాట్లాడటం సరైన పద్ధతి కాదనివారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ విధానాలను ఎండగడతామని స్పష్టం చేసిన కొత్త ప్రభాకర్ రెడ్డి. అనడంతో స్వల్ప ఉద్రిక్తత కాంగ్రెస్ పార్టీ బి అర్ ఎస్ పార్టీ కార్యకర్తల మధ్య నెలకొంది.గణతంత్ర వేడుకల్లో పాల్గొని వెళ్తున్న ఎమ్మెల్యే కారును అడ్డుకున్న కాంగ్రెస్ నాయకులు పోలీసుల జోక్యంతో విరమించుకున్న ఆయా పార్టీ నాయకులు.

# నూతన పాలక వర్గానికి సన్మానం...

**మిరుదొడ్డి, మేజర్ న్యూస్......**




స్థానిక శ్రీ సీతా రాముల కల్యాణ మండపంలో సోమవారం రోజున విజ్ఞాన భారతి ఇంగ్లీష్ మీడియశీ పాఠశాల నిర్వహించిన 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో బాగంగా పాఠశాల కరస్పాండెంట్ సత్తు,సుజాత నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ ఎలుముల మహేశ్వరీ, దేవరాజ్ తో పాటు పాలక వర్గాన్ని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ రాజ్యాంగం అందించిన మౌలిక హక్కులను కాపాడుకుంటూ దేశ ప్రగతికి కృషి చేయవలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు. బిన్నత్వంలో ఏకత్వం భారత దేశానికి అందించిన వరం అని చెప్పారు.మహాను బావుల త్యాగపలితమే స్వేచ్ఛా వాయువు అంటూ వారి త్యాగాలను గుర్తు చేశారు.గత 37 సంవత్సరాలుగా ఏకైక యాజమాన్య సారథ్యంలో గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడం అభినందనీయమని అన్నారు.కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా పలితాలు సాధించడం గర్వించదగ్గ విషయమన్నారు.నిస్వార్థంగా సేవ చేస్తూ ఎంతో మంది విద్యార్థులను తీర్చి దిద్దుతున్న పాఠశాల యాజమాన్యాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ కరుణాకర్ తో పాటు వార్డు సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# 77వ గణతంత్ర దినోత్సవన్ని ఘనంగా నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్

**దుబ్బాక మేజర్ న్యూస్...**



అక్బర్ పేట భుంపల్లి మండలములో సోమవారం రోజున 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య భూంపల్లి గ్రామం లో గణతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొని జాతీయ గీతాన్ని ఆలపించారు.అనంతరం చైర్మన్ వెంకటయ్య మాట్లాడుతూ భారతదేశంలో గణతంత్ర దినోత్సవాన్ని భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజుగా జరుపుకుంటాము అని అన్నారు.భారత రాజ్యాంగ రచించి మనకు అందించిన నిర్మాత మహనీయులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కు ఘన నివాళులు అర్పించారు. చైర్మన్ వెంకటయ్య తో పాటు సర్పంచ్ జన్నారెడ్డి ఉప సర్పంచ్ బాలిశెట్టి అనూష నందం వార్డు సభ్యులు అనిల్ కొండల్ ప్రవీణ్ రాజురంజిత్రాజేల్లవ్వ లక్ష్మీ నర్సవ్వ మాధురి శ్రీకాంత్,సిద్దవ్వ గ్రామ పంచాయతీ కార్యదర్శి అశోక్ మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# వీధి కుక్కల ఏరివేత ప్రారంభం..

**గ్రామస్తులు రైతులు పాఠశాల పిల్లల భద్రతకు ప్రాధాన్యం..**

**సర్పంచ్ ఎన్నికల హామీని నెరవేరుస్తూ సంరక్షణ కేంద్రానికి తరలింపు...**

**హింసరహిత విధానంతో ప్రక్రియ..**

**హర్షం చెస్తున్న గ్రామ ప్రజలు..**



**దుబ్బాక /అక్బర్ పేట భుంపల్లి మేజర్ న్యూస్...**

అక్బర్ పేట భుంపల్లి మండల పరిధిలోని బొప్ప పూర్ గ్రామంలో వీధి కుక్కల కారణంగా గ్రామస్తులు రైతులు పాఠశాల పిల్లలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ప్రజల భద్రతను ప్రధాన లక్ష్యంగా చేసుకొని సర్పంచ్ ఎన్నికల సమయంలో గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు బొప్పాపూర్ గ్రామంలో సోమవారం రోజు నుండి వీధి కుక్కల ఏరివేత (పట్టివేత) కార్యక్రమాన్ని ప్రారంభించామని గ్రామ సర్పంచ్ మాధవనేని భాను ప్రసాద్ అధికారికంగా తెలిపారు.గ్రామ పరిధిలో పాఠశాలలకు వెళ్లే చిన్నారులు వ్యవసాయ పనుల నిమిత్తం పొలాలకు వెళ్లే రైతులు మహిళలు వృద్ధులు వీధి కుక్కల వల్ల భయాందోళనకు గురవుతున్న పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని ప్రజా భద్రత ప్రజా ఆరోగ్యం సామాజిక శాంతి పరిరక్షణే ప్రధాన ఉద్దేశ్యంగా ఈ చర్యలు చేపట్టినట్లు ఆయన వెల్లడించారు.లివీధి కుక్కల కాట్ల నివారణకు చర్యలు..వీధి కుక్కల సమస్యకు సంబంధించి కుక్కలను హతమార్చే విధానాన్ని పూర్తిగా విరమించి మానవత్వంతో కూడిన చట్టబద్ధమైన విధానంలో వాటిని సంబంధిత స్ట్రే డాగ్స్ యూనిట్ / సంరక్షణ కేంద్రానికి తరలించే కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించడం జరిగిందని సర్పంచ్ తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాధవనేని భాను ప్రసాద్ మాట్లాడుతూసర్పంచ్ ఎన్నికల సమయంలో గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం వీధి కుక్కల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. కుక్కలను చంపడం మా లక్ష్యం కాదు. ప్రజల భద్రతతో పాటు జంతు సంక్షేమాన్ని సమానంగా దృష్టిలో పెట్టుకొని హింసకు తావులేని విధానంతో పరిష్కారం అందించడమే మా ఉద్దేశం అని తెలిపారు.హింస కాదు సంరక్షణే మా లక్ష్యం అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు.లివీధి కుక్కల సంరక్షణకు కూడా చర్యలు...అదేవిధంగా గ్రామంలో మిగిలి ఉన్న వీధి కుక్కల కోసం క్రమం తప్పకుండా ఆహారం అందించడం తాగునీటి సదుపాయాలు కల్పించడం రోజువారీ అవసరాలకు సంబంధించిన సంరక్షణ చర్యలు చేపట్టడంవంటి కార్యక్రమాలను గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో కొనసాగించనున్నట్లు ఈ కార్యక్రమాలకు అవసరమైన సహకారాన్ని తన వంతుగా అందిస్తానని సర్పంచ్ తెలిపారు.లిప్రజల భద్రతే లక్ష్యం ప్రజల సహకారం అవసరం..ఈ కార్యక్రమం ద్వారా వీధి కుక్కల కాట్ల సంఘటనలకు అడ్డుకట్ట వేయడంపాఠశాల పిల్లలు నిర్భయంగా వెళ్లి వచ్చే పరిస్థితి కల్పించడం రైతులు మహిళలు వృద్ధులు భయంలేకుండా తమ దైనందిన పనులు చేసుకునేలా చేయడంఅనే లక్ష్యాలతో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. గ్రామస్తులు ఈ చర్యలకు సహకరించాలని వీధి కుక్కల వల్ల ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే గ్రామ పంచాయతీ దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు.బాధ్యతాయుత పరిపాలనకు మరో కీలక అడుగు..ప్రజల ప్రాణాలకు విలువనిచ్చే పరిపాలన జంతు సంక్షేమాన్ని గౌరవించే దృక్పథంతో గ్రామ సమస్యలకు పరిష్కారం చూపడమే బొప్పాపూర్ గ్రామ పంచాయతీ లక్ష్యమని సర్పంచ్ పేర్కొన్నారు. ఈ చర్యలు గ్రామాన్ని ఒక భద్రమైన బాధ్యతాయుతమైన ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దే దిశగా కీలక అడుగుగా నిలుస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు.

# గ్రామస్తులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పిస్తామని ప్రతిజ్ఞ....



**దుబ్బాక /అక్బర్ పేట భుంపల్లి మేజర్ న్యూస్...**

77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం రోజున ప్రాథమికోన్నత పాఠశాల వీరారెడ్డిపల్లి లో నిర్వహించిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గ్రామ పాలకవర్గం గ్రామ పెద్దల తో తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పిస్తామని ప్రతిజ్ఞ చేయించడం జరిగిందని.గ్రామ సర్పంచ్ బాల మల్లేశం మాట్లాడుతూ గ్రామ బడిని కాపాడుకోవాలని అందుకు ప్రతి ఒక్కరం సహకరించాలని తెలియజేశారు.ఈ సందర్భంగా నూతన సర్పంచ్ పాలకవర్గం తమ సొంత ఖర్చుల తో విద్యార్థులకు ఆటపోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాల మల్లేశం తో పాటు ఉప సర్పంచ్ కనకరాజు అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ బాలమణి వార్డు మెంబర్లు ప్రధానోపాధ్యాయులు పెద్ది కుమార్ ఉపాధ్యాయులు తల్లిదండ్రులు గ్రామ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**మేజర్ న్యూస్, నంగునూరు:-**

నంగునూరు మండలం లోని వివిధ గ్రామాల్లో సోమవారం గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఆయా గ్రామపంచాయతీ లో ఘనంగా గణ తంత్ర వేడుకలు నిర్వహించారు.నంగునూరు లో రెవెన్యూ కార్యాలయం వద్ద తహసిల్దార్ ప్రవీణ్ రెడ్డి, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో మహబూబ్ అలీ, ఎమ్మార్సీ వద్ద ఎంఈఓ తగిరెడ్డి దేశ రెడ్డి, రాజగోపాల్ పేట్ పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై టి.వివేక్,సామాజిక ఆసుపత్రి ఎదురుగా డాక్టర్ ప్రవీణ్ కుమార్, ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు గొట్టిపర్తి రామస్వామి , గాంధీ విగ్రహం వద్ద సర్పంచ్ సనాదుల బాల పోచయ్య, అంబేద్కర్ విగ్రహం, గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద పంచాయతీ కార్యదర్శి చంద్రకళ, ఐకేపీ కార్యాలయం వద్ద ఏపీఎం శ్రీనివాస్, వివిధ కమ్యూనిటీ భవనాల ముందు ఆయా గ్రామాల అధ్యక్షులు,కుల సంఘాల నాయకులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.



## అధైర్య పడొద్దు అండగా ఉంటా

**సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్:**



అధైర్య పడొద్దు అండగా ఉంటానని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. సోమవారం మండల పరిధిలోని పుల్లూరు గ్రామం లో పలు కుటుంబాలను ఆయన పరామర్శించారు.గ్రామంలో ని మాజీ సర్పంచ్ ఆంజనేయులు సోదరుడు రమేష్ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి, గ్రామానికి చెందిన పార్టీ సీనియర్ నాయకులు గొడుగు అంజయ్య ను, సీనియర్ జర్నలిస్ట్ పరమేశ్వర్ తల్లి ఇటీవల మృతి చెందగా అతని కుటుంబాన్ని, పార్టీ కార్యకర్తలు గాంధారి చంద్రమౌళి, మంగళారపు కృష్ణ కుటుంబాలను పరామర్శించి, ఆయా కుటుంబాలకు ఆత్మీయ భరోసా, ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సుడా చైర్మన్ మారేడు రవీందర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ కుంచం లత వెంకట్, ఉపసర్పంచ్ ఓగ్గు రాజేష్, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు చింతకుంట మల్లేశం, ఏఎంసీ మాజీ డైరెక్టర్ నక్క రాజేందర్, గ్రామ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## అబివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ చేసి పనులు ప్రారంభించిన.. దుబ్బాక ఎమ్మెల్యే తెలంగాణ ఎస్సీ ఎస్టీ చైర్మన్ కమిషన్ చైర్మన్

**దుబ్బాక మేజర్ న్యూస్...**



దుబ్బాక నియోజకవర్గంలోని అక్బర్ పేట భుంపల్లి మండల పరిధిలోని పలు గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ చేసి పనులను ప్రారంభించిన దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ఎస్సీఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య.ఈ సందర్భంగా అక్బర్ పేట రామేశ్వరంపల్లి తాళ్లపల్లి పోతారెడ్డి పేట గ్రామాలలోని జిల్లా పరిషత్ మండల పరిషత్ ప్రభుత్వ పాఠశాలల్లో కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులకు భూమి పూజ చేసి కార్యక్రమాలను ప్రారంభించారు.పోతారెడ్డి పేట అక్బర్ పేట గ్రామాలలో పాటిగడ్డ శివాలయం. మహిళా భవనాల నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించారు.అనంతరం ఆయా గ్రామాల సర్పంచులు ఉపసర్పంచులు పాలకవర్గ సభ్యులు ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఎస్సీఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్య లకు శాలువాలతో ఘనంగా సన్మానం చేసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ఎస్సీఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య తో పాటు బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రవి ఆయా గ్రామాల సర్పంచులు ఉపసర్పంచులు వార్డు సభ్యులు మాజీ ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు గ్రామస్తులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బాగా చదవండి మంచి ఉత్తీర్ణత సాధించండి

## -ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సీటు పొందితే నేనే ఫీజు చెల్లిస్తా
## -బాసర ట్రిపుల్ ఐటీ లో సీటు పొందినవారికి సొంతంగా ఐ ప్యాడ్ కొనిస్తా





**సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్:**

బైపీసీ విద్యార్థినీలు బాగా చదివి మంచి ఉత్తీర్ణత సాధించి ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సీటు పొందితే తానే స్వంతంగా వారి ఫీజు చెల్లిస్తానని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. సోమవారం మండల పరిధిలోని చింతమడక గ్రామ బిసి గర్ల్స్ రెసిడెన్షియల్ స్కూల్ లో స్టూడెంట్స్ కు బ్లాంకెట్స్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాగ చదివి, మంచి ఉత్తిర్ణత సాధించాలని, బాసర ట్రిపుల్ ఐటీ లో సీటు పొందినవారికి తానే సొంతంగా ఐ ప్యాడ్ కొనిస్తానని అన్నారు. కేసీఆర్ సీఎం కాకముందు రాష్ట్రంలో 16మాత్రమే బిసి గురుకులాలు ఉండేవని, కేసీఆర్ వచ్చాక వాటిని 350కు పెంచారని, అందులో బాలికలకు 50 శాతం గురుకులాలు కేటాయించారని అన్నారు. టెన్త్ వరకు ఉన్న గురుకులాలను కెసిఆర్ ఇంటర్మీడియాట్ కి అప్ గ్రేడ్ చేశారని, 35 బీసీ రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజ్ లను తెచ్చారని అన్నారు. వచ్చే ఏడాది లో సిద్దిపేట మెడికల్ కాలేజీలో 280 మెడికల్ సీట్లు కు పెంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్ రెడ్డి, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభాకర్ వర్మ, బిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు ఎర్ర యాదయ్య, చింతమడక గ్రామ సర్పంచ్, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన దుబ్బాక ఎమ్మెల్యే



**దుబ్బాక మేజర్ న్యూస్...**

దుబ్బాక నియోజకవర్గ పరిధిలోని సోమవారం రోజున దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పర్యటించారు. అక్బర్ పేట భుంపల్లి మండల పరిధిలో పోతారెడ్డి పేట గ్రామంలో దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి సోమవారం రోజున పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి విద్య మౌలిక వసతులు విద్యార్థుల భవిష్యత్‌పై ప్రత్యేక దృష్టి సారిస్తూ పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పోతారెడ్డి పేట గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో రిపబ్లిక్ డే సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులు గ్రామ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు అన్ని విధాలా కృషి చేస్తానని స్పష్టం చేశారు. పాఠశాలకు అవసరమైన అన్ని రకాల మౌలిక వసతులను దశలవారీగా పూర్తిస్థాయిలో కల్పిస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యంగా డిజిటల్ విద్యను ప్రోత్సహించే దిశగా కంప్యూటర్ ఆపరేటర్‌కు సంబంధించిన ఉపాధ్యాయుడిని అత్యంత త్వరితగతిన మంజూరు చేయిస్తానని ఉపాధ్యాయులకు విద్యార్థులకు గ్రామ ప్రజలకు భరోసా కల్పించారు. విద్యార్థులు చదువులోనే కాకుండా క్రీడా రంగాల్లో కూడా ఉన్నతంగా రాణించాలని క్రమశిక్షణ కష్టపడే తత్వం లక్ష్యసాధనతో ముందుకు సాగితే ఉజ్వల భవిష్యత్తు తప్పకుండా సాధ్యమవుతుందని విద్యార్థులకు సూచించారు. గ్రామీణ ప్రాంతాల నుంచి కూడా ప్రతిభావంతులైన విద్యార్థులు రాష్ట్ర జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు. అదేవిధంగా గ్రామంలోని రెండు ప్రైమర్ పాఠశాలలకు సంబంధించి విద్యార్థుల భద్రత దృష్ట్యా కాంపౌండ్ వాల్ నిర్మాణానికి సోమవారం రోజున ఎమ్మెల్యే శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తిచేసి పాఠశాలలకు మరింత భద్రత కల్పించనున్నట్లు తెలిపారు. గ్రామ అభివృద్ధి విషయంలో తనవంతు బాధ్యతగా అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే ఈ సందర్భంగా తెలిపారు. గ్రామంలోని సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి తో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య గ్రామ సర్పంచ్ మౌనిక ఉపసర్పంచ్ ప్రవీణ్ గౌడ్ ఆయా గ్రామాల సర్పంచ్లు ఉపసర్పంచ్ మాజీ ప్రజాప్రతినిధులు వివిధ గ్రామాల నాయకులు ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# జాతీయ జెండాను అవమానపరిచిన..దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి...

**దుబ్బాక మేజర్ న్యూస్...**



77 వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని సోమవారం రోజున దుబ్బాక పట్టణంలో గాంధీ విగ్రహం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించే సమయంలో జెండాను తలకిందులుగా ఆవిష్కరించి అవమానపరిచిన దుబ్బాక శాసనసభ్యులు ఈ దుబ్బాక నియోజకవర్గానికి పాలకుడు కనీసం జాతీయ జెండాను క్రమ పద్ధతిలో ఆవిష్కరించని ఎమ్మెల్యే. ఆయన చేసే తప్పులకు అడుగులు మడుగులు ఒత్తుకుంటున్నా నాయకులు సిగ్గుతో తలదించుకోవాలన్నారు. ఇది భారత జాతిని అవమానపరిచిన ప్రక్రియగా భావిస్తున్నాం. వెంటనే జాతీయపరమైనటువంటి కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు కోరుచున్నమన్నారు.

# ఉత్తమ జూనియర్ లెక్చలర్లకు ఉత్తమ అవార్డులు అందజేసిన.జిల్లా కలెక్టర్ హైమవతి...

**దుబ్బాక మేజర్ న్యూస్...**



దుబ్బాక మండల పరిధిలోని రామక్కపేటలోని టి జి ఎస్ డబ్లు అర్ ఎస్ జూనియర్ ప్రభుత్వ కాలేజి రామక్కపేట విద్యాసంస్థలో విధులు నిర్వహిస్తున్న జూనియర్ లెక్చరర్ సివిక్స్ టి. శోభా రాణి సూపరింటెండెంట్ బి. రమేష్2026 జనవరి 26 గణతంత్ర దినోత్సవం సందర్భంగా సిద్దిపేట జిల్లా స్థాయిలో తమ ఉత్తమ సేవలకు గాను ఉత్తమ ఉద్యోగి అవార్డును అందుకున్నారు. ఈ అవార్డును సిద్దిపేట జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సిద్దిపేట జిల్లా కలెక్టర్ హేమావతి అవార్డు గ్రహీతలకు అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ ప్రధానోపాధ్యాయులు సిద్దిపేట జిల్లా డీసీఓ డా. ఆర్. శారద అవార్డు గ్రహీతలను హృదయపూర్వకంగా అభినందించి వారి సేవలు జిల్లాకు గర్వకారణమని ప్రశంసించారు. భవిష్యత్తులో కూడా విద్యార్థుల విద్యాభివృద్ధికి అంకితభావంతో మరిన్ని ఉత్తమ సేవలు అందించాలని ఆకాంక్షించారు.

# సీఎం సహాయ నిధి పేదలకు ఒక వరం

**మేజర్ న్యూస్, కొండపాక :**

సీఎంఆర్ఎఫ్ పథకాన్ని నిరుపేదలు సద్వినియోగం చేసుకోవాలని జప్తి నాచారం గ్రామ సర్పంచ్ లక్కిరెడ్డి పావని శశిధర్ రెడ్డి తెలిపారు. కొండపాక మండలం జప్తి నాచారం గ్రామంలో లబ్ధిదారులకు సోమవారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామానికి చెందిన వడ్లకొండ స్వామికి 11,500 రూపాయలు, పోతుగంటి ఉపేందర్ కి 8500 రూపాయలు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధిని పార్టీలకు అతీతంగా నిరుపేదలు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జప్తినాచారం గ్రామ ఉపసర్పంచ్ ముస్త్యాల నర్సిములు, ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ రవీందర్ గౌడ్, గజ్వేల్ ఆత్మ కమిటీ డైరెక్టర్ పబ్బోజు వీరబ్రహ్మం, గ్రామ వార్డు సభ్యులు ముస్త్యాల శ్రీకాంత్, వడ్లకొండ శ్రీనివాస్ గౌడ్, బోదాసు తేజ, చంద్రమౌళి, శారదా, దోమల మధు, ముస్త్యాల భాను, ముస్త్యాల బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు:

**కొల్చారం సూర్య మేజర్ న్యూస్....**



మెదక్ జిల్లా కొల్చారం మండల కేంద్రం గ్రామపంచాయతీలో ఘనంగా గణతంత్ర దినోత్సవ (రిపబ్లిక్ డే) వేడుకలు1950 జనవరి 26న భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి, భారతదేశం ఒక సార్వభౌమ, ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా అవతరించిన రోజును ఇది గుర్తు చేస్తుంది. ఈ రోజున పురస్కరించుకొని స్వతంత్ర దినోత్సవ వేడుకలు లో భాగంగా కొల్చారం గ్రామ సర్పంచ్ దేవన్న గారి శేఖర్ గ్రామపంచాయతీ లోజండా ఎగరవేసి సంబరాలు జరిపారు ఈ కార్యక్రమంలో సెక్రెటరీ అంజయ్య కారోబార్ వడ్ల ప్రభాకర్ ఉప సర్పంచ్ కోరంపల్లి రాణి గోపి వార్డు సభ్యులు కృష్ణ అంజనీపుత్ర షేకులు చింతల కృష్ణ ఎర్రోళ్ల శ్రీను ప్రవీణ్ డాక్టర్ బాల్రాజ్ మహేశ్వర్ రెడ్డి సాకేత్ నర్సింలు సంతోష్ రాజేందర్ గౌడ్ విశ్రాంతి ఉపాధ్యాయులు వీరయ్య ఆశన్న గారి కిష్టయ్య యాదగిరి గ్రామ ప్రజలు వివిధ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా 77వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు



**కౌడిపల్లి మేజర్ న్యూస్:**

కౌడిపల్లి మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలల్లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం నాడు ఘనంగా నిర్వహించారు. సోమవారం కౌడిపల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు జిల్లా ఫోరం ఉపాధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసరావు, బి.ఆర్.ఎస్ పార్టీ కార్యాలయం వద్ద పార్టీ అధ్యక్షుడు సార రామ గౌడ్, ఎస్ బీ ఐ బ్యాంక్ వద్ద సౌజన్య , జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం లలిత దేవి, స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై అమరేందర్ రెడ్డి, సమీకృత బాలికల వసతి గృహం వద్ద ఇంచార్జ వార్డెన్ స్వాతి, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపిడివో శ్రీనివాస్, తాసిల్దార్ కార్యాలయం వద్ద తాసిల్దార్ కృష్ణ , అగ్రికల్చర్ కార్యాలయం వద్ద ఏ డి ఏ పుణ్యవతి, పంచాయతీ రాజ్ కార్యాలయం వద్ద పంచాయతీరాజ్ డి ఈ ఈ అమరేశ్వర్, ఐకెపి కార్యాలయం వద్ద ఏపీఎం సంగీత, పశు వైద్య కార్యాలయం వద్ద డాక్టర్ ఫర్హీన్ ఫాతిమా, ప్రభుత్వ ఆసుపత్రి వద్ద సూపరింటెంట్ వెంకటలక్ష్మి, ఎమ్మార్సీ కార్యాలయం వద్ద ఎంఈఓ బాలరాజ్, ఆదర్శ వసతి గృహం ఎస్టీ వసతి గృహం వద్ద ఇన్చార్జ్ వార్డెన్ జయరాజ్, బీసీ హాస్టల్ వద్ద వార్డెన్ ప్రణయ్ కుమార్ మండల పరిధి అన్ని గ్రామాలలో పాఠశాలల వద్ద ప్రధానోపాధ్యాయులు, అంగన్వాడీ కేంద్రాల వద్ద అంగన్వాడీ టీచర్లు, జాతీయ జెండాలను ఆవిష్కరించారు. అనంతరం ఆయా పాఠశాలలో విద్యార్థులు వివిధ వేషధారణలలో ఆకట్టుకున్నారు. జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో కౌడిపల్లి ఉప సర్పంచ్ శ్వేత మల్లికార్జున గౌడ్, పంచాయతీ వార్డ్ సభ్యులు, మెడికల్ ఆఫీసర్ శ్రీకాంత్, బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు కాజీపేట రాకేష్ నాయకులు అమర్ సింగ్ రాథోడ్, గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రం దుర్గా గౌడ్, యువ నాయకులు పోల నవీన్ కుమార్, కౌడ శ్రీనివాస్ గుప్తా, నాయకులు పుండరీకం గౌడ్ సత్యనారాయణ గౌడ్, రాగుల భూమయ్య పటేల్, వెంకటేశ్వరరావు, బచ్చలి నాగరాజు మాజీ ఎంపీపీ రాజు నాయక్ , మాజీ సర్పంచ్ రాజేందర్, కౌడిపల్లి సెక్రెటరీ వెంకటేశం , కారోబార్ ఎల్లం, హై స్కూల్ మాజీ ఎస్ ఎం సి చైర్మన్ జగన్, అధికారులు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు నాయకులు పాల్గొన్నారు.

# మెదక్ ఐడిఓసిలో అదనపు కలెక్టర్ నగేష్ నేతృత్వంలో భారత 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు.

**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి...**

77 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ మెదక్ కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్ నగేష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠకులను, విద్యార్థిని, విద్యార్థులను ఉద్దేశించిఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యంత గొప్ప రాజ్యాంగం మన భారత రాజ్యాంగం అని ,ప్రతి ఒక్కరు రాజ్యాంగ విలువలకు కట్టుబడి, స్వేచ్ఛ, సమానత్వం, సోదర భావంతో జీవిస్తూ, ఉత్తమ పౌరులుగా ఎదగాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో డి. ర్ .ఓ భుజంగ రావు, జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## నేడు మెదక్ కు రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కివెంకటయ్య రాక

**రామాయంపేట మేజర్ న్యూస్**

రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కివెంకటయ్య మంగళవారం నాడు మెదక్ కు వస్తున్నారని డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ ,జిల్లా అధ్యక్షుడు దుబాషి సంజీవ్ తెలిపారు. మంగళవారం నాడు ఉదయం 11 గంటలకు కలెక్టర్ కార్యాలయం లో ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసులు,భూమి సమస్యలు,రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు పై సమీక్షిస్తారని తెలిపారు. బాధితులు,ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు చైర్మన్ ను కలిసి సమస్యలను విన్నవించవచ్చాని తెలిపారు.

## ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు.....

**మద్దూర్/మేజర్ న్యూస్....**



గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మద్దూరు గ్రామపంచాయతీ కార్యదర్శి గద్ద వెంకటేశ్వర్లు, స్పెషల్ బ్రాంచ్ విభాగంలో కానిస్టేబుల్ ముషిగుంపుల రత్నపర్శు, క్రైమ్ విభాగంలో కానిస్టేబుల్ మొటికె రవి లను ప్రభుత్వం ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక చేసింది. ఈ మేరకు సోమవారం జిల్లా కేంద్రంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో జిల్లా కలెక్టర్ హైమావతి చేతుల మీదుగా వెంకటేశ్వర్లు, రత్న పరుశు, రవిలు ప్రశంసాపత్రాలు అందుకున్నారు. ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైన ముగ్గురిని ఆయా శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు ప్రత్యేకంగా అభినందించారు.



## జిల్లా అధికారుల చేతుల మీదుగా ప్రశంసా పత్రం తీసుకున్న ఎస్ఐ పోచయ్య

**రేగోడు మేజర్ న్యూస్:**



జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,ఎస్పీ శ్రీనివాసరావు, ఏఎస్పి మహేందర్,ఎమ్మెల్యే రోహిత్ రావు చేతుల మీదుగా సోమవారం జిల్లా కేంద్రమైన మెదక్ లో ప్రశంశా పత్రాన్ని తీసుకున్నారు.

## టెన్త్ క్లాస్ విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ చేసిన జర్నలిస్ట్

**రేగోడు మేజర్ న్యూస్:**

రిగణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని టెన్త్ క్లాస్ చదివే విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ ను జర్నలిస్ట్ వడ్ల సంతోష్ కుమార్ సోమవారం రేగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకువాళ్ళ నానమ్మ,తాత వడ్ల వీరమ్మ - హన్మయ్య జ్ఞాపకార్థం ఎగ్జామ్స్ ప్యాడ్స్ పంపిణీ చేయడం జరిగింది.జర్నలిస్ట్ మాట్లాడుతూ విద్యార్థులు ఏకగ్రత శ్రద్ధతో బాగా చదివి శాత శాతం ఉత్తీర్ణత సాధించి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు మంచి పేరును తేవాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సుశీల,జూనియర్ అసిస్టెంట్ చంద్రశేఖర్, సిఆర్పీ సంతోష్ కుమార్,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు..

రామాయంపేట మేజర్ న్యూస్



నిజాంపేట మండల వ్యాప్తంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. రామాయంపేట నిజాంపేట మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్ ఐ బాలరాజ్ ఎస్ఐ రాజేష్, జాతీయ జెండా ఆవిష్కరించారు. రైతు వేదిక వద్ద వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి,తాహసిల్దార్ కార్యాలయంవద్ద తహసీల్దార్ రజనీ కుమారి తాహసిల్దార్ శ్రీనివాస్, కోనాపూర్ సర్పంచ్ వెంకట్ రెడ్డి కత్రాల్ స్రవంతి రాజేందర్ గ్రామపంచాయతీ వద్ద సర్పంచ్ నరేందర్, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో రాజిరెడ్డి,సొసైటీ కార్యాలయం వద్ద సొసైటీ సీఈఓశోబారాణి,విద్యుత్ సబ్ స్టేషన్ కార్యాలయం వద్ద విద్యుత్ ఏఈ గణేష్, కాంగ్రెస్ కార్యాలయం వద్ద జిట్టి మారుతి, మండల సమైక్య బోనం వద్ద ఏపిఎం అశోక్, ఆధ్వర్యంలో త్రివర్ణ పతాకాన్ని ఎగరవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజాంపేట మండల గ్రామ ప్రజలందరికీ 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. గ్రామాల్లో ప్రజలంతా శాంతియుత వాతావరణం లో గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో,ఆర్ ఐప్రీతి,సీనియర్ అసిస్టెంట్ రమేష్,ఏఈవో రమ్య, ఉప సర్పంచ్ గేరిగండి బాబు, కార్యదర్శి నర్సింలు, వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, మహేందర్,నసీరుద్దీన్,వై వెంకటేశం,కొమ్మాట సత్యనారాయణ,వెంకటేష్ గౌడ్,కొమ్మాట బాబు,లైన్మెన్ రమేష్,సంజీవ్, కాంగ్రెస్ నాయకులు గ్రామపంచాయతీ వార్డు సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవం

చేగుంట:: మేజర్ న్యూస్::-



– చేగుంట మండలంలో 77వ భారతదేశ గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. భారతదేశం రాజ్యాంగం అమలులోకి వచ్చిన దినోత్సవం కావడంతో ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల వద్ద జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ప్రభుత్వం, ప్రవేటు పాఠశాలలను విద్యార్థులకు క్రీడా పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు. మండల తాసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ శివప్రసాద్ జాతీయ జెండాను ఎగురవేశారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో చిన్నారెడ్డి విద్యా వనరుల కేంద్రం వద్ద మండల విద్యాధికారిని నీరజ, వ్యవసాయ మార్కెట్ వద్ద తాడేం వెంగళరావు,మండల వ్యవసాయ కార్యాలయం వద్ద ఏవో హరిప్రసాద్ మహిళా సమాఖ్య కార్యాలయం వద్ద ఎంపీ ఓ దుర్గయ్య చేగుంట గ్రామపంచాయతీ వద్ద సర్పంచ్ స్రవంతి సతీష్ రైతు సంఘం వద్ద అధ్యక్షులు రమేష్ జిల్లా పరిషత్ హై స్కూల్ వద్ద ప్రధానోపాధ్యాయురాలు నీరజ, మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల కార్యాలయాల వద్ద ఆయా సర్పంచ్లు జాతీయ జెండాలను ఎగురవేశారు.

# 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రాథమిక పాఠశాల నగరం యందు గణతంత్ర వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి

రామాయంపేట మేజర్ న్యూస్



నిజాంపేట మండలం లోని నూతన గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులు సర్పంచ్ మరియు వార్డ్ మెంబర్లకు పంచాయతీ సెక్రెటరీ గారికి ,ఏపీపీసీ చైర్మన్ గారికి ప్రాథమిక పాఠశాల నగరం ఉపాధ్యాయ బృందం శాలువాలతో సత్కరించడం జరిగింది. తర్వాత విద్యార్థులు నృత్యాలతో పాటలతో అలరించడం జరిగింది తర్వాత నూతనంగా ఎన్నుకోబడిన గ్రామ సర్పంచ్ శ్రీమతి సుశీల సురేష్ గారు పాఠశాలకు సౌండ్ బాక్స్ మరియు ఆర్ .ఓ వాటర్ ఫిల్టర్ పాఠశాలకు డైరెక్ట్ చేయడం జరిగింది తర్వాత నగరం గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ శ్రీ గూగులోత్ నాజామ్ గారు పాఠశాలకు ఆరు కుర్చీలను డొనేట్ చేయడం జరిగింది. మరియు నగరం గ్రామ ఉపసర్పంచ్ గారు గూగులోత్ నాజామ్ గారు ఐదవ తరగతిలో మొదటి ర్యాంక్ సాధించిన విద్యార్థికి 1011/– రూపాయలు నగదు ప్రోత్సాహం ఇస్తానని విద్యార్థులకు ప్రోత్సహించడం జరిగింది. రెండవ ర్యాంకు సాధించిన విద్యార్థికి 511 / – రూపాయలు నగదు బహుమతి ఇస్తానని ప్రోత్సాహకంగా ప్రకటించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి గజ్జల ఉమారాణి గారు ఉపాధ్యాయులు వెంకటేష్,కల్పన,స్రవంతి గారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ గారైన శ్రీమతి సుశీల సురేష్ గారు గ్రామ ఉపసర్పంచ్ గారైన శ్రీ గూగులోత్ నాజాం గారు 8 వార్డులకు చెందిన వార్డ్ మెంబర్లు పంచాయతీ సెక్రటరీ ఆరీఫ్ హుస్సేన్ గారు ఏఏపీసీ చైర్మన్ భాగ్యలక్ష్మి గారు పాల్గొన్నారు..



# సంఘమిత్ర యువజన సంఘ అధ్యక్షుడిగా దొంకెన మల్లేశం:




కొల్చారం సూర్య మేజర్ న్యూస్....

మెదక్ జిల్లా కొల్చారం మండల కేంద్రంలో సోమవారం గత కొన్ని సంవత్సరాలుగా నిర్వహిస్తున్న సభా సమావేశంలో సంఘమిత్ర యువజన సంఘం ద్వారా యువకులు గ్రామంలో ప్రతి సంవత్సరం 26 జనవరి సందర్భంగా సంఘమిత్ర సంఘానికి నూతన అధ్యక్షుని ఏర్పాటు చేస్తారు సోమవారం నిర్వహించిన సమావేశంలో సంఘమిత్ర యువజన సంఘానికి దొంగన మల్లేశం ను ఎన్నుకున్నారుయువత గళం గ్రామ భవిష్యత్ అనే నినాదంతోకొల్చారం గ్రామంలో జరిగిన సమావేశంఇకపై కొల్చారం దిశను నిర్ణయించేది యువతేనని స్పష్టం చేస్తూ సంఘమిత్ర యూత్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ప్రస్తుత అధ్యక్షులు అశోక్ అధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఇది కమిటీ కాదు ఇది ఉద్యమం నూతన నాయకత్వం అని తెలియజేస్తూ అధ్యక్ష ఎన్నికలు తెలియజేశారు:– అధ్యక్షులు. దొంకెన మల్లేశం– ఉపాధ్యక్షులు.బొజ్జ సంపత్ కుమార్ – ప్రధాన కార్యదర్శి: తమ్మలి సంతోష్ కుమార్– కోశాధికారి: వర్కల చంద్రశేఖర్ – సహాయ కార్యదర్శి: చక్రధర్ గౌడ్ – యువత సంకల్పం: మాటలకన్నా పనులు వ్యక్తులకన్నా గ్రామం నిన్నకన్నా రేపు యువతను ఏకం చేస్తూ, సామాజిక సేవలు, అభివృద్ధి కార్యక్రమాలు, సాంస్కృతికక్రీడా రంగాల్లో కొల్చారం పేరును మండలజిల్లా స్థాయిలో గర్జింపజేయడమే మా లక్ష్యం అని నూతన కమిటీ ప్రకటించింది.

# నేడు మంబోజిపల్లి, మాచవరం గ్రామాల్లో విద్యుత్తు సరఫరాలో అంతరాయం.

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి..

..మెదక్ మండలంలోని ఎన్ఎస్ఎఫ్ విద్యుత్తు సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు, స్తంభాలు వేయడం, ఇతర కరెంట్ పనులు చేయనున్న నేపథ్యంలో ఈ సబ్‌స్టేషన్ పరిధిలోని మంబోజిపల్లి, మాచవరం గ్రామాల్లో మంగళవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని మెదక్ ట్రాన్స్‌కో ఏడీఈ మోహన్ బాబు, మెదక్ రూరల్ ఏఈ రాజ్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఈ రెండు గ్రామాలకు కరెంట్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఏడీఈ, ఏఈలు పేర్కొన్నారు. ఈ విషయంలో ఆయా గ్రామాల ప్రజలు తమకు సహకరించాలని ఏడీఈ మోహన్ బాబు, ఏఈ రాజ్ కుమార్ కోరారు.

# అప్పాజీపల్లి పాఠశాలకు 20000 వెయ్యిల చెక్కును అందించిన ఫాహాడ్ పాషా:

కొల్చారం సూర్య మేజర్ న్యూస్....

మెదక్ జిల్లా కొల్చారం మండలం కేంద్రంలోని అప్పాజీ పల్లి గ్రామంలో యుపిఎస్ పాఠశాలలో 26 జనవరి గణతంత్ర దినోత్సవ (రిపబ్లిక్ డే )వేడుకలు ఘనంగా నిర్వహించారు అనంతరం స్కూల్ విద్యార్థులకు స్టేజి నిర్మాణానికి 20వేల రూపాయల చెక్కును అందించిన కాంగ్రెస్ పార్టీ యువనాయకుడు. గత కొన్ని. సంవత్సరాలుగా యుపిఎస్ అప్పాజీపల్లి పాఠశాలలో వివిధ కార్యక్రమాలకు మరియుఆటపోటీలు నిర్వహిస్తున్న కార్యక్రమాలకు స్టేజీ లేక ఇబ్బంది పడుతున్నారని గమనించిన యువ నాయకుడు ఫహాద్ పాషా 20వేలా రూపాయలు చెక్కును స్కూల్ సిబ్బందికి .అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో అప్పాజీపల్లి గ్రామ సర్పంచ్ వెంకట్ గౌడ్ (గజిని) చలం యాదాద్రి సావిత్రి సదాల నర్సింహులు సుశీల కొంగోటి వీరేశం రామానుజన్ యుపిఎస్ పాఠశాల సిబ్బంది గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు :

**పాపన్నపేట మేజర్ న్యూస్:**



మండలం పరిధిలోని నాగసన్ పల్లి ఉన్నత పాఠశాలలో నేడు 77 వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలోముఖ్యఅతిథిగా విచ్చేసిన గ్రామ సర్పంచ్ శ్రీమతి దండెం సుశీల మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని రాజ్యాంగ విలువలను ప్రతి ఒక్కరు పాటించాలని ఆమె సూచించారు. విద్యార్థులు ప్రతిరోజు బడికి హాజరై చక్కగా చదువుకొని మంచి ఫలితాలు సాధించాలని అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ శ్రీమతి పోలబోయిన చంద్రమ్మ గారు తెలిపారు. ఉప సర్పంచ్ మహమ్మద్ సిరాజుద్దీన్ మాట్లాడుతూ మౌలిక సదుపాయాల కృషికి ప్రభుత్వ సహకారంతో పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రధానోపాధ్యాయులు నజీరుద్దీన్, గ్రామ సర్పంచ్ దండెం సుశీల, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ పోలబోయిన చంద్రమ్మ,ఉప సర్పంచ్ మహమ్మద్ సిరాజుద్దీన్, మహిపాల్ రెడ్డి,ఇంద్రసేనారెడ్డి, జగదీశ్వర్ దేవచిత్తం, సామెల్, విజయ, వార్డు సభ్యులు అమ్మదర్శ పాఠశాల కమిటీ సభ్యులు, పంచాయతీ సెక్రెటరీ,ఉపాధ్యాయులు యువజన సంఘాల సభ్యులు,, గ్రామ పుర ప్రముఖులు,గ్రామ ప్రజలు విద్యార్థులు పాల్గొన్నారు.



# కారెక్కిన కాంగ్రెస్ నేత.

**రామాయంపేట(మేజర్ న్యూస్):**



రామాయంపేట మున్సిపల్లో కాంగ్రెస్ నుంచి కౌన్సిలర్ టికెట్ దక్కని మంగలి బాలు కారు ఎక్కారు.పట్టణానికి చెందిన ఈయన సోమవారం మాజీ మంత్రి హరీష్ రావు,మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డిల సమక్షంలో బి.ఆర్.ఎస్ కండువా కప్పుకున్నారు.ఈ సందర్భంగా పద్మా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ ఈసారి కూడా రామాయంపేట మున్సిపల్ బి.ఆర్.ఎస్ కైవసం చేసుకుంటుందని పద్మా దేవేందర్ రెడ్డి స్పష్టం చేశారు.కాంగ్రెస్ లో తనకు సరైన ప్రాధాన్యత లేదని..అందుకే బి.ఆర్.ఎస్ లో చేరినట్లు బాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కంటారెడ్డి తిరుపతిరెడ్డి, జితేందర్ గౌడ్,బాధే చంద్రం,పుట్టి యాదగిరి,ఉమా, హస్నోద్దీన్, బా శ్రీను లు ఉన్నారు.

# చారిత్రక కట్టడాల వివరాలు సేకరణ

**పెద్ద శంకరంపేట మేజర్ న్యూస్**



పేట మండలంలో సోమవారం ప్రత్యేక గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికంగా ఉన్న కోటలు బురుజులు పురాతన ఆలయాలు వంటి ప్రాచీన కట్టడాల వివరాలను సేకరించి ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపారు. వాటికి సంబంధించిన చిత్రాలను సేకరించి సంబంధిత వెబ్సైట్లో అప్లోడ్ చేయనున్నారు. ఈ కార్యక్రమంలో పేట సర్పంచ్ జంగం రేణుక శ్రీనివాస్, ఉప సర్పంచ్ రాజు గౌడ్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి వెంకటరమణ పాల్గొన్నారు.



# ఉత్తమ ఉద్యోగిగా ఎంపిక

**పెద్ద శంకరంపేట మేజర్ న్యూస్**

మండల కేంద్రం పెద్ద శంకరంపేట లో విద్యుత్ శాఖ హెల్పర్గా విధులు నిర్వహిస్తున్న గోపాల్ ఉత్తమ ఉద్యోగిగా ఎంపికయ్యారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రం మెదక్లో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. ఆయన వెంట విద్యుత్ ఏఇ శ్రావణ్ కుమార్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# తాహసిల్దార్ ను సన్మానించిన ఆలయ పాలకవర్గం..

**రామాయంపేట మేజర్ న్యూస్**



నిజాంపేటమండల పరిధిలోని చల్మెడలో శ్రీ తిరుమల స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. మూడవరోజు వేడుకల్లో భాగంగా తహశీల్దార్ శ్రీనివాస్, డిప్యూటీ తహశీల్దార్ రమ్య శ్రీ,లు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఛైర్మన్ రాంరెడ్డి వారిని శాలువాతో సన్మానించారు. ఉత్తర ద్వార ముఖం గల స్వామివారిని దర్శించుకోవడం పూర్వజన్మ సుకృతమని, మండల ప్రజలపై స్వామి అనుగ్రహం ఉండాలని తహశీల్దార్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ ప్రీతి, డైరెక్టర్లు బాజా రమేష్,ఎల్లా గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రథోత్సవ కార్యక్రమం

**రామాయంపేట మేజర్ న్యూస్**



నిజాంపేట మండల పరిధిలోని చల్మెడ శ్రీ తిరుమల స్వామి బ్రహ్మోత్సవాలు, జాతరలో భాగంగా మూడవరోజు రథోత్సవ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిరుమల స్వామి బ్రహ్మోత్సవాలలో గోవిందా నామస్మరణతో పురవీధుల గుండా తిరుగుతూ రథోత్సవ కార్యక్రమానికి ఘనంగా నిర్వహించామన్నారు.ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారన్నారు. అలాగే ఆలయానికి నూతన రథాన్ని బహుకరించిన మామిడాల జ్యోతి గిర్మేయ దంపతులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహణ అధికారి రవికుమార్, పురోహితులు వెంకట రామ్మోహన్ శర్మ, సంతోష్ శర్మ, ఆలయ కమిటీ చైర్మన్ అక్క పల్లి రామిరెడ్డి, డైరెక్టర్లు బాజా రమేష్, ఎల్లా గౌడ్,రాజిరెడ్డి,కాకి రాజయ్య,తుమ్మల రమేష్, ఆకుల రాజు,తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ సేవకు ప్రశంస

**పెద్ద శంకరంపేట మేజర్ న్యూస్**

మండల కేంద్రమైన పెద్ద శంకరంపేటకు చెందిన ఆసూరి సరళ ఉత్తమ అంగన్వాడి ఉపాధ్యాయురాలుగా ఎంపికయ్యారు సోమవారం మెదక్ పట్టణంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ స్థానిక ఎమ్మెల్యే మైనపల్లి రోహిత్ రావు చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు ఈ కార్యక్రమంలో ఎస్పీ శ్రీనివాసరావు అడిషనల్ కలెక్టర్ నాగేష్ టి డబ్ల్యూఓ హేమ భార్గవి సిడిపిఓ పద్మలత లు పాల్గొన్నారు



# కొల్చారం మండల కేంద్రంలో ఘనంగా రిపబ్లిక్ డే సంబరాలు:

**కొల్చారం సూర్య మేజర్ న్యూస్...**



మెదక్ జిల్లా కొల్చారం ప్రతీ సంవత్సరం జనవరి 26న కొల్చారం మండలఅన్ని గ్రామాలవ్యాప్తంగా గణతంత్ర దినోత్స వేడుకలు ఘనంగా నిర్వహిస్తారు. భారతదేశం రాజ్యాంగం అమల్లోకి వచ్చిన సందర్భంగా జనవరి 26న గణతంత్ర దినోత్సవం (రిపబ్లిక్ డే ) జరుపుకుంటారు. 1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్రం వచ్చినప్పటికీ, 1950వ దశకంలోనే భారత్‌కు సంపూర్ణ స్వరాజ్యం సిద్ధించింది. గణతంత్ర దినోత్సం సందర్భంగా కొల్చారం మండల కేంద్రంలో తాసిల్దార్ ఎంపీడీవో కొల్చారం పోలీస్ స్టేషన్ గ్రామపంచాయతీ పాఠశాలల్లో ప్రత్యేక వేడుకలు నిర్వహిస్తారు. ఈ ఏడాది రిపబ్లిక్ డే.ఘనంగా జరుపుకున్నారు.రాజ్యాంగ గొప్పతనం: డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి నేతృత్వంలో రూపొందించబడిన మన రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం. ఇది కేవలం ఒక పుస్తకం కాదు.కోట్లాది భారతీయుల స్వేచ్ఛ, సమానత్వం మరియు న్యాయానికి సజీవ సాక్ష్యం. కుల, మత, వర్గ విభేదాలు లేకుండా ప్రతి పౌరుడికి సమాన హక్కులను కల్పించిన గొప్ప స్వేచ్ఛ మన రాజ్యాంగం.1950 జనవరి 26న భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి, భారతదేశం ఒక సార్వభౌమ, ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా అవతరించిన రోజును ఇది ఘనంగా త్రివర్ణ పథకాన్ని ఎగరవేశారు ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ శ్రీనివాస్ చారి నాగవర్ధన్ ఎంపీడీవో రఫీస ఉన్నిసా కొల్చారం ఎస్సై మహమ్మద్ పోలీస్ స్టేషన్ సిబ్బంది మరియు ఆయా అధికారులు అనధికారులు రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు..

**పెద్ద శంకరంపేట్. మేజర్ న్యూస్**



పెద్ద శంకరంపేట మండలంలో సోమవారం ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయా ప్రభుత్వ కార్యాలయాల వద్ద. గ్రామపంచాయతీ లో. ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో. పలు ప్రధాన కూడళ్ల వద్ద అధికారులు పలువురు జాతీయ జెండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కిషోర్. ఎంపీడీవో క్రాంతి కుమార్. ఎంఈఓ వెంకటేశం. పేట సర్పంచ్ జంగం రేణుక శ్రీనివాస్. నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**కౌడిపల్లి మేజర్ న్యూస్:**



బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం నాడు ఘనంగా నిర్వహించారు.మండల కేంద్రంలోనీ బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం ఎదుట పార్టీ అధ్యక్షుడు సారా రామా గౌడ్ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పోల నవీన్ కుమార్, దుర్గా రెడ్డి, కౌడిపల్లి వార్డు సభ్యులు రాజీ రెడ్డి, బోంతమ్మ సంగప్ప, సందీప్,యాదమ్మ శేఖర్, లక్ష్మి శరత్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**కౌడిపల్లి మేజర్ న్యూస్:**

దేవులపల్లి గ్రామంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం నాడు ఘనంగా నిర్వహించారు.గ్రామ పంచాయతీ కార్యాలంలో సర్పంచ్ తిరుపతి రెడ్డి జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్రీకాంత్, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు బహుమతులు అందజేసిన మెదక్ జిల్లా యూత్ గౌడ సంఘం అధ్యక్షులు..

**నర్సాపూర్ సూర్యా మేజర్ న్యూస్..**



నర్సాపూర్ మండల పరిధిలోని పెద్ద చింతకుంట గ్రామంలోని ప్రాథమిక ఉన్నత జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో గణతంత్ర దినోత్సవ సందర్భంగా విద్యార్థులు విద్యార్థినిలకు ఆట పోటీలు పెట్టడంతో క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు విద్యార్థులకు పెద్ద చింతకుంట గ్రామానికి చెందిన మెదక్ జిల్లా యూత్ గౌడ సంఘం అధ్యక్షులు పత్రాలు రాజేష్ గౌడ్ గెలుపొందిన విద్యార్థి విద్యార్థులకు తన సొంత డబ్బులతో 300 మంది విద్యార్థులకు విద్యార్థినిలకు ఆయా పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు బహుమతులు అందజేయడంతో పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయురాలు రాజేష్ గౌడ్ బహుమతులు అందజేయడంతో ఆనందం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శివకుమార్ ఉప సర్పంచ్ కుమ్మరి అంజయ్య నెంబర్లు నందిగామ రాజు గ్రామ పెద్దలు ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# ఘనంగా గణతంత్ర దినోత్సవం వేడుకలు

**రేగోడు మేజర్ న్యూస్:**

మండల కేంద్రమైన రేగోడుతోపాటు మండలంలో సోమవారం అధికారులు ,ప్రజాప్రతినిధులు జాతీయ జెండాలను ఆవిష్కరించి గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.అనంతరం తహసిల్దార్ దత్తారెడ్డి విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సీతారావమ్మ, సూపరిడెంట్ రమేష్, ఎస్సై పోచయ్య, డాక్టర్లు వికాస్ ,శ్వేత, గిర్ధవర్ లు శరణప్ప,విజయలక్ష్మి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రవీణ, కేజీబీవీఎస్ఓ స్వయంప్రభ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దిగంబర్ రావు, మాజీ మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు చోటు మియా ,సర్పంచ్ పర్వీన్ సుల్తానా చోటు మియా, ఉప సర్పంచ్ ధనలక్ష్మి మల్లికార్జున్, ఏఎంసీ డైరెక్టర్ కలేటి శ్రీధర్,మాజీ సర్పంచ్ మన్నే విజయభాస్కర్, మాజీ ఎంపిటిసిలు మన్నె నరేందర్, నర్సింలు,మాజీ పిఎసిఎస్ చైర్మన్ రాధాకిషన్, నాయకులు ఖాజీ హామీదోద్దీన్,ఖాజీ మిస్బాఓ ద్దీన్, మల్లేశం ఎల్ఐసి తదితరులు పాల్గొన్నారు.



# ఇంస్టాగ్రామ్ పోస్ట్ ను స్పందించి నిండు ప్రాణాన్ని కాపాడిన హద్నూర్ ఎస్ఐ సుజిత్

**న్యాల్కల్ , సూర్య మేజర్ న్యూస్**

సంగారెడ్డి జిల్లా న్యాల్కల్ మండలంలో మానవత్వానికి ప్రతీకగా నిలిచిన ఘటన సోమవారం చోటుచేసుకుంది. న్యాల్కల్ మండలం హద్నూర్ గ్రామానికి చెందిన పాలిటెక్నిక్ పూర్తి చేసిన ఓ యువతి లవ్ ఫెయిల్యూర్ కారణంగా తీవ్ర మనస్తాపానికి లోనై ఆత్మహత్య చేసుకోవాలనే ఉద్దేశంతో సోషల్ మీడియా వేదికగా ఇంస్టాగ్రామ్‌లో పోస్ట్ చేయగా, జిల్లా సోషల్ మీడియాను పర్యవేక్షిస్తున్న సిబ్బంది ఈ విషయాన్ని వెంటనే హద్నూర్ ఎస్ఐ సుజిత్ దృష్టికి తీసుకెళ్లారు.సమాచారం అందిన వెంటనే అప్రమత్తమైన ఎస్ఐ సుజిత్ తన సిబ్బందితో కలిసి యువతి ఉన్న లొకేషన్‌ను గుర్తించి, వ్యవసాయ పొలాల్లోకి చేరుకున్నారు. అక్కడ యువతితో మాట్లాడి ఆమెను మానసికంగా ధైర్యపరచారు. ప్రేమ విఫలమైనంత మాత్రాన జీవితం ముగిసినట్లుకాదని, చదువుపై దృష్టి సారించి భవిష్యత్తును మెరుగుపరచుకోవాలని హితవు పలికారు.ఎస్ఐ సుజిత్ నచ్చచెప్పడంతో యువతి ఆత్మహత్య ఆలోచనను విరమించుకుని శాంతించగా, అనంతరం ఆమెను సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగించారు. తమ కుమార్తె ప్రాణాన్ని కాపాడిన ఎస్ఐ సుజిత్‌కు యువతి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ఐ సుజిత్ మాట్లాడుతూ, సమస్యలు తాత్కాలికమేనని, ఆత్మహత్యకు ఎట్టి పరిస్థితుల్లోనూ పాల్పడకూడదని, ఏ సమస్య వచ్చినా పోలీసులకు లేదా నమ్మకమైన వ్యక్తులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.ఈ ఘటనలో ఎస్ఐ సుజిత్ మానవత్వం, బాధ్యతాయుతమైన విధులు ప్రజల ప్రశంసలు అందుకుంటున్నాయి.